
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 26, జనవరి 2025 | 16 పేజీలు



## ఇందిరమ్మ పేరు పెడితే ఇండ్లు ఇచ్చే ప్రసక్తే లేదు



2లో.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

# స్థానిక సంస్థల సమరంలో నిలిచేదెవరు..?






**ఎన్నికలపై ప్రధాన పార్టీల గురి ఆరోపణలతో అభివృద్ధి పక్కదారి ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో పెనుమార్పులు ఏడాది పాలనపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆ జిల్లాకు చేరగని ముద్ర ఉంది.. స్వరాష్ట్ర సాధనలో తొలి దశ ఉద్యమానికి బీజం పడింది అక్కడే.. ఉద్యమ యోధుల,పోరాటాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా... స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సైరన్ మోగనుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.. పాలకవర్గ సమయాలు ముగిసిపోనున్న సమయంలో నేతలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం జెండాలు మారుస్తున్నారు. గ్రామపంచాయితీల్లో సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది గడుస్తుంది..అప్పటి నుండి గ్రామపంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ల పదవి కాలం కూడా ముగిసింది.మరోవైపు బిల్లులు రాక మాజీలు రోడ్డెక్కిన ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

2 లో..

## భూటకపు ఎన్ కౌంటర్లను వ్యతిరేఖించండి


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दक्षिण सब जोनल ब्यूरो
प्रेस वक्तव्य

**దామోదర్ చనిపోయాడంటు తప్పుడు లేఖలు విడుదల చేసారు.**

**అమాయక ఆదివాసీలను హతమర్చారు.**

**భద్రతా బలగాల దాడులను తిప్పికొట్టిన పిఎల్ జిఏ బలగాలు**

**అమరుల త్యాగం వృధా కాదు**

**సౌత్ బస్తర్ సబ్ జోనల్ బ్యూరో సమత**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: భూటకపు ఎన్ కౌంటర్లను వ్యతిరేఖించాలని అమాయక అదివాసీలపై బలగాలు చేస్తున్న హింసను ఖండించాలని మావోయిస్టు దక్షణ బస్తర్ సబ్ జోనల్ బ్యూరో సమత పేరిట శనివారం పత్రికలకు లేఖ విడుదల చేసారు. జనవరి 16,17న 8000 మంది పోలీసు బలగాలను సమీకరించి బీజాపూర్ జిల్లాలోని సింగవరం తుండెపల్లి మల్లంపేట పూజారి కంకేర్ తేమల్బట్టి గ్రామాల ప్రజలపై జరిగిన దాడి పిరికిపంద దాడులని ఆ దాడులను మా పిఎల్ జి ఏ బలగాలు తిప్పికొట్టాయని అన్నారు. ఈ పిరికి దాడుల్లో 4 గ్రామాల లో 8 మంది కార్మికులు..

2 లో..

## ఏ షరతు లేకుండా బీజేపీలో చేరుతున్నా



2లో..

**సామాన్య కార్యకర్తగానే పనిచేస్తా మేయర్ సునీల్ రావు**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: బిజెపి పార్టీలో ఏ పని అప్పగించినా చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తిస్తానని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు అన్నారు.. శనివారం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ పంక్షన్ లో కేంద్ర హోంశాఖ సహాయ ..




# ఇందిరమ్మ పేరు పెడితే ఇండ్లు ఇచ్చే ప్రసక్తే లేదు

**కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధాని ఫోటో ఉండాల్సిందే**
**దావోస్ పెట్టుబడులపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా**
**ఈ ఫార్ములా రేస్ కేసులో కేటీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు**
**అవినీతిలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది**
**ఎన్నికలెప్పుడొచ్చినా కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీదే**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

కరీంనగర్,ప్రభాతవార్త:

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరు పేడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధానమంత్రి కూడా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని స్పష్టం చేశారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంఓయూలు జరిగాయంటూ జరుగుతున్న ప్రచారమంతా హంబక్ అని కొట్టిపారేశారు. గత పదేళ్లలో 5 లక్షల కోట్ల రూపాయలకుపైగా పెట్టబడులు రాబోతున్నాయని అవగాహన ఒప్పందాలు చేసుకున్నారని, ఆచరణలో మాత్రం పదో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా... 2014 నుండి నేటి వరకు దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంఓయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారు? ఆచరణలో ఎన్ని పెట్టబడులు వచ్చాయి? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాల్కి అని సవాల్ విసిరారు.

శనివారం కరీంనగర్ లోని ఎస్ బీఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ సునీల్ రావుతోపాటు ఇద్దరు కార్పొరేటర్లు,బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారందరినీ బీజేపీలో సాదరంగా ఆహ్వానిస్తూ బండి సంజయ్ కాషాయ కండువా కప్పారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ

నరేంద్రమోదీ నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ సిద్ధాంతాలు నమ్మి బీజేపీలో చేరుతున్న కరీంనగర్ మేయర్ సునీల్ రావు,కార్పొరేటర్లు స్వప్న, శ్రీదేవిలకు స్వాగతం పలికారు.బీజేపీలో వారి చేరిక వందకు వంద శాతం ఉపయోగపడుతుందన్నారు. బీజేపీలో చేరుతామని చాలా మంది వస్తున్నారు... అయితే భూకబ్జాలకు పాల్పడే వారిని బీజేపీలో చేర్చుకోబోమన్నారు. కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరో నిన్నటి కేంద్ర మంత్రి రాకతో ప్రజలకు తేటతెల్లమైందన్నారు. ఇకపై ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీదే అని స్పష్టం చేశారు. కేంద్రం నుండి నిధులు తెచ్చినా గత 10 ఏళ్లుగా ఏనాడూ బీఆర్ఎస్ నన్ను పిలవలేదన్నారు. స్మార్ట్ సిటీ పైసలు నేను కొట్లాడి తెస్తే,నన్ను పిలవకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారన్నారు.స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే నేను కొట్లాడితేనే ఆ నిధులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారాన్నారు. ఇంత కష్టపడ్డా,నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా ఇబ్బంది పెట్టారన్నారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులవల్లే కరీంనగర్ లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు నిన్నటి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ మీటింగ్ తో అర్థమైందన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయాయన్నారు. బీఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తోందన్నారు.కేసీఆర్ అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి గురువు కేసీఆరే అని అన్నారు. అందుకే ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, డ్రగ్స్, ఫాంహౌజ్ సహా స్కాంలన్నీ మరుగునపడ్డాయన్నారు. ఈ ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ రేపే అరెస్ట్ అంటూ, నెల రోజులు ఊదరగొట్టి ఏం సాధించారన్నారు.

కేటీఆర్ అరెస్ట్ కు అన్ని ఆధారాలున్నాయని సీఎం చెప్పిన తరువాత కూడా ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో కప్పం కట్టగానే ఈఫార్ములా కేసును అటకెక్కించారన్నారు. గ్రీన్ కో వంటి సంస్థలను భయపెట్టడంవల్ల ఏం లాభం, గ్రీన్ కో సంస్థ నుండి కాంగ్రెస్ పార్టీకి చందాల రూపంలో పైసలు ముట్టాయన్నారు.పార్టీ చందాల పేరుతో పైసలు తీసుకుని మళ్లీ ఆ సంస్థనే ఇబ్బంది పెట్టడం ఎంత వరకు కరెక్ట్ అని అన్నారు.

బీఆర్ఎస్ స్కాంలపై దారి మళ్లించేందుకు దావోస్ పెట్టుబడుల జాతర పేరుతో ప్రచారం చేసుకుంటున్నారన్నారు.

ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నరని తెలిపారు.ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు వైద్యం అందక చస్తున్నా పట్టించుకోరా అని తెలిపారు.పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నా స్పందించరా అని ప్రశ్నించారు.

గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే కేంద్రం నిధులే కారణమన్నారు.కేంద్రం నిధులిస్తే దొబ్బిపోతున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్ అని తెలిపారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే... కేంద్రం నుండే నిధులు తెచ్చి కార్పొరేషన్ ప్రజలందరికీ 24 గంటలపాటు నీళ్లందిస్తామన్నారు...

## ఏ షరతు లేకుండా బీజేపీలో చేరుతున్నా

మొదటి పేజి తరువాయి..

మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ యస్ పార్టీని వీడి, సునీల్ రావు బిజెపిలో చేరాడు.ఈ సందర్భంగా సునీల్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏ షరతు లేకుండా బీజేపీలో చేరుతున్నానని,సామాన్య కార్యకర్తగానే పనిచేస్తానని స్పష్టం చేశారు.బండి సంజయ్ నిధులు తెస్తే, ఆ సొమ్మును దండుకున్నది కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అని తెలిపారు.నా జోలికొస్తే గంగుల కమలాకర్ అవినీతి, అక్రమాల బండారం బయటపెడతనని తెలిపాడు. కరీంనగర్ లో జరిగిన ప్రతి స్కాం వెనుక గంగుల కమలాకర్ ఉన్నారన్నాడు. బండి సంజయ్ నాయకత్వంలోనే కరీంనగర్ లో అభివృద్ధి జరుగుతోందన్నారు.కరీంనగర్ లో జరిగిన ప్రతి అభివృద్ధి పనుల వెనుక బండి సంజయ్ సహయ సహకారాలున్నాయన్నారు. శ్రీలంక, బ్యాంకాక్ పోయి పత్తాలాడి తందనాలాడే బతుకు గంగులది అని విమర్శించారు.నగరంలో గంగుల బినామీలతోనే అన్ని రకాల కాంట్రాక్టు పనులు చేయిస్తూ దోచుకుంటున్నరని అన్నారు.ఏ టెండర్ వచ్చినా అందులో ఎంత కమీషన్ వస్తుందన్నదే గంగుల ఆలోచన అని ఆరోపించారు.స్మార్ట్ సిటీ నిధులు బండి సంజయ్ తెచ్చారని వాస్తవాలు చెబితే గంగులకు ఎందుకు కోపం అని ప్రశ్నించారు.నాకు మేయర్ పదవి రావడానికి ప్రధాన కారణం వినోద్ కుమార్ అని అన్నారు.మొదట్లో నాకు మేయర్ పదవి రాకుండా అడ్డుకున్నది గంగుల కమలాకర్ అని తెలిపారు.

అన్ని అవమానాలు దిగమింగుకుని బీఆర్ఎస్ లో 5 ఏళ్లుగా పనిచేసినట్లు తెలిపారు.కరీంనగర్ లో ప్రజల సమస్యలను ప్రస్తావించినప్పడల్లా,నిధులు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని కొనియాడారు. గంగులకు, బండి సంజయ్ కు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. బండి సంజయ్ ఏనాడూ పైసలు అడగలేదన్నారు. ఏనాడు నాకు ఫలానా పని కావాలని కూడా అడగని క్లీన్ హిస్టరీ బండి సంజయ్ ది అని వాక్యానించారు. అడుగడుగునా అవినీతి, ప్రతి పనిలో కమిషన్ తీసుకునే నీచ చరిత్ర గంగుల కమలాకర్ ది అని ఆరోపించారు. కరీంనగర్ లో అభివృద్ధి ఆగకూడదనే ఉద్దేశంతోనే బీజేపీలో చేరుతున్నానని చెప్పరు.చాలా మంది కార్పొరేటర్లు బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.గంగుల మందుతాగించి డిన్నర్ పార్టీలు పెట్టి బతిమాలాడుతున్నా, వాళ్లంతా త్వరలోనే బీజేపీలోకి రాబోతున్నరని తెలిపారు.

## స్థానిక సంస్థల సమరంలో నిలిచేదెవరు..?

మొదటి పేజి తరువాయి..

గత ప్రభుత్వాన్ని అసమర్థ అవినీతి ప్రభుత్వం గా చూపెట్టేందుకే బిల్లులు ఇవ్వడం లేదన్న విషయం అందరికీ తెలిసిందే..పైకి మాత్రం ఖజానా ఖాళీ చేశారని సాకు చూపుతూ లబ్ధి పొందేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుంది.మున్సిపాలిటి పాలక వర్గాల పదవీ కాలం కూడా ఈ నెలతో ముగియనుంది. అయితే ఎన్నికలు జరిగితే 13 నియోజకవర్గాల వారీగా పార్టీల బలాబలాలు ఇలా వున్నాయో అన్న అంశంపై వార్త దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.....

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 4 జిల్లాలైన పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,జగిత్యాల, కరీంనగర్ లలో 13 నియోజక వర్గాలు ఉండగా అందులో కరీంనగర్, హుజురాబాద్, మనకొండూరు, చొప్పదండి, హుస్నాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం, జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, వేములవాడ, సిరిసిల్లలు ఉన్నాయి.. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కొన్ని పార్టీలు ఉన్నికిని కోల్పోయాయి.. ఎమ్మెల్యే, ఎంపి ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీకి జిల్లాలో గట్టి ఎదురుదెబ్బ తగిలిందనే చెప్పుకోవచ్చు.. అందుకు ప్రధానంగా గతంలో ఉన్న ప్రజాప్రతినిధులు చేసిన తప్పులు అనే విమర్శలు ఉన్నాయి... అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లాలో మంచి పట్టు సాధించింది. అయితే గత కొంతకాలంగా అధికార పార్టీలో కూడా నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు నడుస్తున్నాట్లు సమాచారం ..పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బిజెపి గ్రాఫ్ అమాంతం పెరిగింది..

### ఉమ్మడి జిల్లాలోని రాజకీయాలు:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న రెండు నియోజక వర్గాలు వేములవాడ, సిరిసిల్ల లో భిన్న రాజకీయాలు నడుస్తున్నాయి..సిరిసిల్ల నియోజక వర్గానికి బిఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ఉన్నాడు..జిల్లా కేంద్రమైన అక్కడ పెద్దగా కాంగ్రెస్ కార్యకలాపాలు కనిపించడం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి.ఎంతసేపు కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ ప్రోగ్రామ్స్ అడ్డుకోవాలనే చూస్తున్నారే తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదనే చర్చ కొనసాగుతోంది. ఇక వేములవాడ నియోజక వర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఆది శ్రీనివాస్ ఉన్నాడు.అక్కడ కూడా ఆశించిన స్థాయిలో గత సంవత్సరం కాలంగా అభివృద్ధి జరగలేదని చర్చ జరుగుతుంది.ప్రజలు స్థానిక సమరంలో ఎలా స్పందిస్తారో జిల్లాలో మరి.

జగిత్యాల జిల్లాలో ఉన్న ధర్మపురి నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే గా ఉన్నాడు..స్థానికంగా ఉండటం లేదు అనే అంశం ఒకవైపు అయితే,మరో వైపు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జగిత్యాల నియోజకవర్గం నుంచి బిఆర్ యస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ సంజయ్ కుమార్ కొద్ది నెలలకే కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దీంతో అక్కడ బిఆర్ యస్ క్యాడర్ అంతా అయోమయంలో పడింది.కేవలం తన స్వార్థం కోసమే కాంగ్రెస్ లో సంజయ్ చేరాడు అని అప్పట్లో నిరసనలు వెల్లువెత్తాయి..కానీ అవేమీ పట్టించుకోకుండా సంజయ్ ప్రజల సంక్షేమం కోసమే పార్టీ మారినట్లు చెప్పుకొచ్చారు..కానీ అసలు గత ప్రభుత్వ పదవీకాలం రావాల్సిన పెండింగ్ బిల్లుల విడుదల కోసం మాత్రమే పార్టీ మారినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. కోరుట్ల నియోజకవర్గానికి బిఆర్ యస్ పార్టీ కి చెందిన సంజయ్ ఎమ్మెల్యేగా ఉన్నారు..కానీ నియోజక వర్గం లో ఎటువంటి అభివృద్ధి లేదనే ప్రజలు చెప్తున్నారు.రాష్ట్రంలో అధికారంలో వేరే పార్టీ ఉండటం వల్లే ఇలా జరుగుతుందనే వార్తలు వస్తున్నాయి..

పెద్దపల్లి జిల్లాలో ఉన్న మంథని నియోజక వర్గానికి కాంగ్రెస్ పార్టీ కి చెందిన దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు... ఆయన రాష్ట్ర మంత్రి వర్గంలో ఉండటంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు..కానీ కొంతమంది ప్రజలను ఆయనకు నేరుగా కలవానియ్యకుండ, సమస్యలు చెప్పుకోకుండా దిగువశ్రేణి క్యాడర్ అడ్డుపడుతునట్లు సమాచారం.. రామగుండం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ కి చెందిన మక్కన్ సింగ్ ఎమ్మెల్యేగా ఉన్నాడు. అక్కడ ప్రధానంగా సింగరేణి ప్రాంతం, అభివృద్ధి కార్యక్రమాలు శంఖుస్థాపనలు మాత్రం జరుగుతున్నట్లు తెలుస్తోంది. పెద్దపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన విజయ రమణ రావు ఉన్నాడు.అక్కడి ప్రజల ప్రధాన సమస్య జిల్లా చుట్టూ బైపాస్ రోడ్డు లేకపోవడంతో పెద్దపల్లి పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..జిల్లా కేంద్రంలో పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాలు విజయరమణ రావు చేపడుతున్నపటికి ప్రజల్లో అసంతృప్తి నెలకొన్నట్లు సమాచారం.

కరీంనగర్ జిల్లాలో ఉన్న హుస్నాబాద్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.ఆయన రాష్ట్ర మంత్రిగా కూడా కొనసాగుతున్నారు.గత సంవత్సర కాలంగా నియోజక వర్గంలో అభివృద్ధికి కృషి చేస్తున్నారు..అయినప్పటికీ ప్రజల్లో వారి పనులు జరగటం లేదు అనే ఆరోపణలు బహిరంగంగానే చేస్తున్నారు..మంత్రి చుట్టూ ఉన్న కోటరీ ద్వారా తప్ప నేరుగా వెళ్తే ఏ పనులు జరగటం లేదు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హుజూరాబాద్ నియోజక వర్గంలో బిఆర్ యస్ పార్టీకి చెందిన పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నాడు..అయితే రాష్ట్రంలో వేరే పార్టీ అధికారం లో ఉండటం,నిత్యం కాంట్రవర్సీ చేస్తూ వార్తల్లో ఉండటంతోనే సంవత్సరం గడిచిపోయింది అనే చర్చ కొనసాగుతోంది...నియోజక వర్గంలో కొత్తగా అభివృద్ధి పనులు ఏమి జరగటం లేదు...కేవలం బిఆర్ యస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీ అన్నట్లుగా నియోజక వర్గంలో రచ్చ నడుస్తుంది...

మానకొండూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఉన్నాడు..ప్రాంతంలో అభివృద్ధి కొంత మందకొడిగా సాగుతోంది..నియోజక వర్గంలో ఉన్న పలు ప్రాంతాల్లో ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతకు చూపిస్తున్నట్లు సమాచారం.. చొప్పదండి ఎమ్మెల్యే గా కాంగ్రెస్ పార్టీకి చెందిన మెడిపల్లి సత్యం ఉన్నాడు.నియోజక వర్గంలో అభివృద్ధి కొనసాగుతుంది..అయితే గత ఎన్నికల సమయంలో సత్యం ఇచ్చిన వాగ్దానాల మేరకు మాత్రమే రాబోయే ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి...

కరీంనగర్ ఎమ్మెల్యేగా బిఆర్ ఎస్ పార్టీకి చెందిన గంగుల కమలాకర్ ఉన్నాడు.అయితే రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండటంతో అభివృద్ధి జరుగుతున్నప్పటికీ అది కూడా కాంగ్రెస్ ఖాతాలో పడుతుంది..బిఆర్ యస్ పార్టీ నేతలు ఇతర పార్టీల్లోకి చేరుతుడటం వచ్చే ఎన్నికల్లో బిఆర్ యస్ పార్టీ బిగ్ షాక్ తగలనుందనే చెప్పుకోవచ్చు..

### పోటీలో 3 ప్రధాన పార్టీలు:

మొత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న నాలుగు జిల్లాలో ప్రధాన పార్టీలు బిజెపి,కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్య స్థానిక ఎన్నికల సమరంలో గట్టి పోటీ నెలకొనే అవకాశాలు మెండుగా ఉన్నాయి...అయినప్పటికి ప్రజలు గత సంవత్సరం కాలంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి వైపు మొగ్గ చూపుతారా లేక అధికారంలో ఉన్న పార్టీ అని జిల్లా ఓటర్లు ఓట్లు వేస్తారా చూడాలి..ప్రజల్లోకి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను బలంగా తీసుకెళ్లే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు నిలుపుకునేందుకు కృషి చేస్తుంది.. అయితే గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో పార్టీ బి ఫాం లేని ఎన్నికల్లో కూడా పార్టీలు,జెండాలు అంటూ నినదించారు.

బిఆర్ యస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేకపోయినట్టికి రాబోయే అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికల నేతలు సహకారం కూడా ఉండాలి..ఇదే ఉద్దేశ్యంతో పట్టు నిలుపుకోవాల్ని గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు సమాచారం..కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎలాగైనా స్థానిక సంస్థల్లో పట్టు సాధించాలని చూస్తూ పావులు కదుపుతోంది...అయితే బిజెపి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.మూడు ప్రధాన పార్టీలకు ఎక్కువగా రాబోయే ఎన్నికల్లో పార్టీలు మారిన వాటితోనే ఎక్కువ ఇబ్బంది జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఎందుకంటే ఇతర పార్టీల నుంచి నూతనంగా పార్టీ కండువా కప్పుకున్న వారినే అందలం ఎక్కిస్తారు అనే ఉద్దేశ్యంతోనే కొంతమంది నాయకులు సొంతగా కార్యాచరణ, ప్రణాళికలను కూడా సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం..ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలనే కుతూహలం ఈ సారి గతం కంటే ఎక్కువ మంది ఆశావహుల్లో కనిపిస్తుంది.ఏది ఏమైనప్పటికీ స్థానిక ఎన్నికల సమరం దగ్గరపడుతుండటంతో ఉమ్మడి జిల్లా రాజకీయాలు మాత్రం వేడి ఎక్కయి..ఈ సారి ఎన్నికల్లో మాత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.మూడు ప్రధాన పార్టీల్లో భారీ మార్పులు జరిగే అవకాశం లేకపోలేదు.. దీంతో ఏ పార్టీకి నష్టం ఏ పార్టీకీ అనుకూలం అవుతుందో చూడాలి... ఏ నాయకుడు పట్టు నిలిపి స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో భారిలో ఉన్న వారిని గెలిపించుకొని రాజకీయాల్లో పట్టు నిలుపుకుంటారో మరి.....

# విలీన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేశాం

**- మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర రావు**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా గత ఐదు సంవత్సరాల పాటు మున్సిపల్ పాలకవర్గం మొత్తం ఎనలేని కృషి చేసిందని మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర రావు అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గల వైకుంఠధామాన్ని కోటి రూపాయల నిధులతో అభివృద్ధి చేసి దానిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పరిధితో పాటు విలీన గ్రామాలైన ధర్మారం, కొత్తపల్లి , రామన్నపల్లి గ్రామాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లేందుకు మున్సిపల్ పాలకవర్గం ఎనలేని కృషి ఫలించిందని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో విలీనం కాకముందు మౌలిక సదుపాయాలు అధ్వానంగా ఉండడం చేత గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారని, మూడు గ్రామాలు విలీనమైన తర్వాత మున్సిపల్ నిధుల నుండి గ్రామాలలో కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు బొద్దుల అరుణ రవీందర్, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధా సదానందం, జుగురు సదానందం, మాజీ ఎంపిటిసి అరకాల వీరేశలింగం తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**- రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్**

వేములవాడ, ప్రభాతవార్త.



వివిధ పోలీస్ స్టేషన్లలో పలు నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరవబడ్డ రౌడీ షీటర్లపై నిరంతం నిఘా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్‌గా ఉన్న వారికి శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని, లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతోపాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్‌ను తొలగించడం జరుగుతుందని అన్నారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, అల్లర్లలో ప్రమేయం ఉన్న వారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రమేష్, మారుతి, పృథ్వీందర్ గౌడ్, అంజయ్య, అశోక్, ప్రశాంత్ రెడ్డి తదితరులున్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు

**నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హెచ్చరించారు. జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే సూసైడ్ స్టార్ కౌశిక్ రెడ్డి అని, ప్రజలే తరిమి కొడుతున్నారని సోషల్ మీడియా వేదికగా మీరంతా చూశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తా అంటే కౌశిక్ రెడ్డి అగం ఆగం అవుతున్నాడని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గత పదేళ్లలో ఏ ఒక్కరోజైనా గ్రామ సభ పెట్టారా...? పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా...? ఎమ్మెల్సీగా, విప్ గా ఉన్న సమయంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇచ్చావా....? అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి వాటి అమలుకు కృషి చేయాలని, ప్రతి కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కోరుతున్నానని అన్నారు. గత నాలుగు రోజుల నుండి గ్రామాల్లో గ్రామ సభలు సజావుగా జరిగాయని, ప్రతి పక్ష పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేశారని తెలిపారు. నాలుగు పథకాలకు సంబంధించి సర్వే పూర్తిగా జరిగిందని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు సమగ్ర సర్వేలో జరిగిన వాటిని ఆధారంగా పేర్లు వచ్చాయని తెలిపారు. లిస్టులో వారి పేరు లేకపోతే రాబోయే రోజుల్లో కూడా దరఖాస్తులు ఇవ్వొచ్చునని, ఇది నిరంతర ప్రక్రియ అని, ప్రజలెవరూ అధైర్యపడవద్దని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలాగా ప్రభుత్వం, ఇంచార్జి గా నేను కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గడపగడపకు పథకాలను చేరవేస్తుందని తెలిపారు.

## ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత

**- ఆర్డీవో రమేష్ బాబు**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



ఓటరుగా ఓటు వేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని హుజూరాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో, ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఎన్నికల్లో తప్పనిసరిగా కుల, మత వర్గాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. నిజాయితీగా ప్రతి ఓటరు ఓటు వేయడం వల్ల మంచి ప్రతినిధులు ఎన్నిక అవుతారని అన్నారు. మన బాధ్యత సక్రమంగా నిర్వర్తించకపోతే నష్టపోయేది ప్రజలే అని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఓటరుగా ఓటు వేయడం తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు, ఆర్ఐ రంజిత్ రెడ్డి, శేఖర్, తులసీదాస్, మురళీ మోహన్, భాస్కర్, జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.

## యువత మహనీయుల అడుగు జాడల్లో నడవాలి

**- సుభాష్ చంద్రబోస్ జంక్షన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**


వేములవాడ, ప్రభాతవార్త.



యువత మహనీయుల అడుగు జాడల్లో నడవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌లో సుభాష్ జంక్షన్, ఆదర్శ అంబేద్కర్ సంఘ కమ్యూనిటీ హాల్ భవనాన్ని శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. వేములవాడ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని గతంలో కంటే ఒక ఫీట్ ఎక్కువగా పెంచి ఏర్పాటు చేయడం జరిగిందని, రుద్రంగి మండల కేంద్రంలో నాలుగు లక్షలతో అంబేద్కర్ క్యాంస విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కుల సంఘాలు ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. మూడు మాసాల క్రితం అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి నేడు ప్రారంభించుకున్నట్లు తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలుపుతానని అన్నారు.

## మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం...

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగిసిన సందర్భంగా ప్రణవ్ బాబు పాలకవర్గ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవి లేకపోయినా ప్రజా క్షేత్రంలో ఉండే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జీ తిప్పారపు సంపత్, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాం రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొనగంటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ డే వేడుకలు

మంథని ప్రభాతవార్త :



జాతీయ ఓటర్స్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ భారతదేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్ కౌన్సిలర్లు , మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# అసమర్థతకు కేరాఫ్‌గా కాంగ్రెస్ పాలన

### ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తుందని, అసమర్థతకు కేరాఫ్‌గా కాంగ్రెస్ పాలన నిలుస్తుందని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు శాసించే స్థాయిలో ఉన్న ప్రజలు కాంగ్రెస పాలనలో యాచించే స్థాయికి దిగజారిపోయారన్నారు. గ్రామ సభలు కాంగ్రెస్ పార్టీ సభలుగా మారాయే తప్పా ప్రజలకు ఈ సభలతో ఏలాంటి ఉపయోగం లేదన్నారు. జనవరి 26నుండి లబ్దిదారులకు పథకాలు ఇస్తామని చెప్పి సభలు పెడితే ఇదంతా ఏం లేదని కేవలం పేర్లు చదువుతున్నామనడం హాస్యాస్పదమన్నారు. కాం గ్రెస్ పాలనలో పనిచేత కాక సబ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు తప్పా ఒక్క పనులు కావని, ఎన్నికల ముందు ప్రజలకు పనులు చేస్తామని హడావిడి చేస్తున్నారని, ఎన్నికల తర్వాత ఎవ్వరు



కనబడరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల నుండి రూ. 5వేలు సూలు చేస్తున్నాయని, ప్రజలు ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వవద్దన్నారు. ఈ సమావేశంలో నాయకులు దారిశెట్టి రాజేష్, చీటి వెంక ట్రావ్, ఫహీం, అతిక్, మురళిలతో పాటూ పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## "ప్లాస్టిక్ కవర్లకు వ్యతిరేకంగా మొదటి అడుగు" కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్, కిరాణ వర్తక సంఘాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్లకు వ ్యతిరేకంగా మొదటి అడుగు కార్యక్రమంపై శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్, కిరాణ వర్తక సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల ఆరోగ్యానికి జరిగే సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను నిషేదించాలని, ఈ ప్లాస్టిక్ కవర్లు నిషేదించడానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కిరాణ్ వ్యాపార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక రంగానికి మహమూద్ అలీ చేసిన సేవలు చిరస్మరనీయం

కథలాపూర్, ప్రభాతవార్త



బడుగు, బలహీన కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధుడు కార్మిక సంఘాల నేత మహబూబ్ అలీ కార్మిక రంగానికి చేసిన సేవలు చిరస్మరనీయమని, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు అన్నారు. మండలంలోని సిరికొండ గ్రామంలో మహబూబ్ అలీ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికులకు కూలీ ధరల పెంపు, పీఎఫ్, కరువు భత్యం, బోనస్, పెన్షన్, సంక్షేమ పథకాల సౌకర్యం కోసం అనేక ఉద్యమాలు చేసి, సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని, కార్మికుల హక్కులు సంక్షేమం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు నరేష్, భూమారెడ్డి, గుండేటి లక్ష్మి, భూమారెడ్డి, దశరథం, రాధ, రాంబాబు, వంశీకృష్ణ, సమీర్, గంగు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీఎల్ ప్రతిభ చూపుతున్న దోసిలి ఫౌండేషన్ జట్టు

భీమారం, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో జరుగుతన్న కోరుట్ల ప్రీమియర్ లీగ్‌లో దోసిలి ఫౌండేషన్ జట్టు ఆటగాళ్లు ప్రతిభ చూపుతున్నారు. టోర్నమెంట్‌లో వరుసగా రెండవ విజయంతో గ్రూప్‌లో టేబుల్ టాపర్‌గా నిలిచారు. ఈమ్యాచ్‌లో ఆల్ రౌండ్ ప్రతిభతో జట్టుగా సమిష్టి విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో మాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా శ్రీహరి, జట్టు బౌలర్‌లుగా మహివాస్, శ్రీహరి, తిరుపతి, వంశీ, శివకుమార్‌లు రాణించి ఛషింగ్ టీంలను నిలువరించారు. జట్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లు శ్రీహరి, మహీవస్ తిరుపతి, ప్రవీణ్‌లకు జట్టు స్పాన్సర్‌లు టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగోని రాజాగౌడ్, మండలాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ఎఎంసీ చైర్మెన్ మ్యాదం విన్, మాజీ సర్పంచ్‌లు తేలు నరేష్, అంగడి ఆనంద్‌లు నగదు బహుమతులు అందజేశారు.

## ప్రజాస్వామ్యానికి పునాదే ఓటు

-ఆర్డీఓ జివాకర్

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యానికి పునాదే ఓటని, ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ భవిష్యత్తును మార్చేస్తుందని కోరుట్ల ఆర్డీఓ జివాకర్ అన్నారు. పట్టణంలోని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పలు కళాశాలల విద్యార్థులచే అంబేడ్కర్ చౌరస్తా వద ్ద నుండి నందీచౌరస్తా వరకు ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నివసించే 18సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో జాతి, మతం, కులం, వర్గం, భాష తారతమ్యాలు లేకుండా ఎలాంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ రాములు, ఎస్సై శ్రీకాంత్, పలు విద్యాసంస్థల నిర్వాహకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మెన్‌ను పరామర్శించిన జువ్వాడి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి నానమ్మ ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు కొం

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



జగిత్యాల పట్టణ 41,44,9వ వార్డు లలో టి యు ఎఫ్ ఐ డి సినిధులు 90 లక్షలతో అభివృద్ధి పనులకు ఆయా వార్డుల్లో భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .9వ వార్డులో టీటీడీ ద్వారా మంజూరైన 10 లక్షల నిధులతో భజన మందిరం నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, వోద్ది శ్రీలత రామ్మోహన్ రావు,రామాలయం మాజీ చైర్మెన్ నరేష్, నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. తంరాజం, నక్క సుధీర్, సాయిరెడ్డి, శశిం దర్‌రెడ్డి తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

భీమారం, ప్రభాతవార్త



మండలంలోని రాజలింగంపేట్ గ్రామానికి చెందిన గుగ్గిళ్ల గంగారాం ఇటీవల తాండ్రియాల ఎక్స్‌రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తేలు నరేష్, నీరేటి మల్లేశం, చెక్కపల్లి సంజీవ్, ఎనుగంటి హరిష్‌లతో పాటూ మృతుని బంధువులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ పోటీల్లో రాణించిన విద్యార్థులు

భీమారం, ప్రభాతవార్త



మండలంలోని గోవిందారాం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పెయింటింగ్ పోటీల్లో రాణించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొద్దుటూరి రాజేశం తెలిపారు. ముంబాయి రంగోత్సవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత నవంబర్ నెలలో విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు చేపట్టారు. ఇట్టి పెయింటింగ్ పోటీ ఫలితాలు వెలువడగా పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు బంగారు పతకాలు, ఆరుగురు విద్యార్థులు వెండి పతకాలు, ఇద్దరు విద్యార్థులు కాంస్య పథకాలు సాధించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఏపీసీ చైర్మెన్ బాసోజి కవిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. 4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ..జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ మాట్లాడుతూ, నూతన 4 నూతన పథకాల లాంచింగ్ కు ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ,అదనపు కలెక్టర్లు బి, ఎస్ లత గౌతమ్ రెడ్డి, జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు, మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, డిఆర్డిఓ , రఘు వరుణ్, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వహించి, ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, జరగబోయే ఎన్నికల్లో విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల గంగరాజం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నిక

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండల రూరల్ చెల్గల్ గ్రామం ఎమ్మార్పీఎస్ రూరల్



మండల అధ్యక్షుడు దాసరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్షడప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మ్మార్పీఎస్ గ్రామ గ్రామాన్ని బలోపేతం చేయడం కోసం గ్రామ కమిటీ నియమించడం జరుగుతుందన్నారు అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు గ్రామ శాఖ అధ్యక్షునిగా చిట్యాల గంగరాజం ఉపాధ్యక్షులుగా సింగారపు రాకేష్ కోశాధికారులుగా ఇప్పల గంగాధర్ దాసరి మహేష్ ప్రధాన కార్యదర్శి గా సింగారపు గంగాధర్ సలహాదారులుగా చిట్యాల వేణు చిట్యాల శేఖర్ బడుగు శ్రీనివాస్ నియమితులయ్యారు ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఇప్పల తిరుపతి ఇప్పల భూమయ్య తడగొండ లక్ష్మణ్ చిట్యాల తిరుపతి చిట్యాల వెంకన్న దాసరి రమేష్ బడుగు తిరుపతి ఇప్పల రాకేష్ తడగొండ మధు తడగొండ భూమయ్య బాలే లింగయ్య యువకులు పాల్గొన్నారు

## సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపెల్లిలో శనివారం రోజున రేషన్ కార్డ్ ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం అర్హులైన లబ్ధిదారులను సర్వే చేసేందుకు ఇంటింటా అధికారులు లబ్ధిదారుల వివరాలు సేకరించడం జరిగింది ఈ సర్వే లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల విద్యార్థుల జైత్రయాత్ర

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



పుదుచ్చేరిలో ఈ నెల 21 నుండి 25 వరకు జరిగిన ఆరు రాష్ట్రాల దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుడు బహుమతులు సాధించారు. మోంట్ కార్మెల్ హై స్కూల్ విద్యార్థి సి హెచ్ మణిదీప్ రూపొందించిన బార్డర్ అలారమ్ ద్వితీయ బహుమతి సాధించటం తో పాటు వ్యక్తిగత విభాగం లో తెలంగాణ ట్రోఫీ సాధించాడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మెట్ పల్లి విద్యార్థులు వర్షిత, వాగ్దేవి గైడ్ టీచర్ సతీష్ సహకారంతో రూపొందించిన మల్టీ పర్పస్ క్రాప్ ప్రొటెక్టర్ ప్రాజెక్టు ప్రత్యేక బహుమతి సాధించగా, రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ కు ప్రత్యేక బహుమతి లభించింది. ఈ బహుమతులను వారు పుదుచ్చేరి స్పీకర్ సెల్వం, విద్యా శాఖ మంత్రి శ్రీ నమశ్శివాయం, విశ్వేశ్వరయ్య మ్యూజియం డైరెక్టర్, పుదుచ్చేరి ఎస్ సి ఆర్ టీ డైరెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి ,జిల్లా విద్యాశాఖాధికారి రాము మరియు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ అభినందించారు.

## వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలలో ఎంపీడీఓ స్వరూప, తహసీల్దార్ రమేష్ లు వార్త తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం రోజున ఆవిష్కరించారు. వార్త దినపత్రిక ప్రజా సమస్యల పై ప్రత్యేక కథనాలను ప్రచురిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుందని తహసీల్దార్ రమేష్ అన్నారు. ఎంపీడీఓ స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజలకు చేకూరేలా అవగాహన కల్పించడంలో వార్త దినపత్రిక ముందుంటుదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, పాత్రికేయులు గంగమల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో బహుమతి పొందిన కుమ్మరి పల్లి ప్రధానోపాధ్యాయుడు

**రాయికల్ ప్రభాతవార్త :**



ఈ నెల 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగిన ఆరు రాష్ట్రాల దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరి పల్లి ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన తక్కువ ఖర్చు మరియు ఖర్చు లేని బోధనోపకరణాలతో కూడిన సూపర్ సైన్స్ కిట్ కు ప్రత్యేక బహుమతి లభించగా పుదుచ్చేరి ఎస్ సి ఆర్ టీ డైరెక్టర్ ప్రియదర్శిని, జాయింట్ డైరెక్టర్ శివగామి గారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాము గారు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**

పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ శనివారం ముగిశాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు పాల్గొని, ఫైనల్స్ మ్యాచ్ ప్రారంభించారు, పోటీల అనంతరం గెలుపొందిన విజేతలుగా జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లాస్థాయి మొదటి స్థానంలో వెల్కటూర్ రెండవ స్థానంలో మల్లన్నపేట్ నిలిచాయి, జిల్లాస్థాయి కబడ్డీ విభాగంలో బీర్పూర్ మొదటి స్థానంలో పెగడపల్లి రెండో స్థానంలో నిలువగా మహిళల విభాగంలో కబడ్డీ మొదటి స్థానం తాటిపల్లి , రెండో స్థానం జగిత్యాల్, నిలిచాయి, ఈ కార్యక్రమానికి, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్ , యువజన వాలంటరీ మారం గణేష్ ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో టీం మెంబెర్స్ లత, లహరి శ్యామల శ్రీకాంత్ వికాస్ సాయి పవన్ హరీష్ అరవింద్ శ్రీనాథ్ అభి రాహుల్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సూర్యోదయ హై స్కూల్లో ముందస్తు గణతంత్ర వేడుకలు

మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:

పట్టణంలోని శ్రీ సూర్యోదయ హైస్కూల్ లో ముందస్తు గణతంత్ర



వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు సాంస్క ృతిక కార్యక్రమాలు చూపరులను ఘనంగా ఆకట్టుకున్నాయి ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో నాటకాలతో అందరినీ అలరించారు ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ దొంతుల రాజకుమార్ డైరెక్టర్ చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ ప్రిన్సిపాల్ విజయ

## జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



జాతీయ ఓటరు దినోత్స వం సందర్భంగా పట్టణంలోని 23వ వార్డులో శనివారం వార్డు కౌన్సిలర్ ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వార్డులోని మూడు బూతులకు సంబంధించిన బిఎల్వోలు ఓటర్ల తో ఓట్లు వేసేటప్పుడు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలుపుతూ ఓటర్లతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పై నియోజకవర్గ నేత ఒజ్జల శ్రీనివాస్, బి ఎల్ వో లు బయ్య పద్మ, లహరి, అమల, వార్డు ప్రజలు పాల్గొన్నారు. కుమారి ఉపాధ్యాయ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## శతాధిక వృద్ధ శిఖామణి యనమనగాండ్ల రాములు మృతి తీరని లోటు

రేండ్ల శారదా కుమారస్వామి అంత్యక్రియలకు 5000 సాయం

రామగిరి ప్రభాతవార్త:



మండలంలోని కల్వచర్ల గ్రామ శతాధిక వృద్ధ శిఖామణి యనమనగాండ్ల (మేదరి) రాములు (106) మృతి బాధకరం అని రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. శుక్రవారం రాత్రి 7.30 లకు రాములు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రేండ్ల శారద కుమారస్వామి రాములు ఇంటి వద్దకు వెళ్లి పార్థివ మృతదేహానికి నివాళులు అర్పించి, 5000 ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వచర్ల గ్రామంలో రాములు సేవలు మరువలేనివన్నారు, రాములు తన వ్యక్తిగత జీవితంలో ఉన్నతంగా బతికేవాడని, పురాణాలు, ఇతిహాసలు, గ్రంధాల పై పట్టు సాధించాడని అన్నారు. తాను సంస్క ృతి సంప్రదాయ పట్ల అనుభవజ్ఞుడని, అతని జీవితం నుండి చాలా నేర్చుకోవలసిన విషయాలు ఉన్నాయన్నారు. రాములు లేని లోటు తీర్చలేమని,వారి జీవితం గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## మాదిగ సంఘం ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పట్టణంలో మెట్పల్లి డివిజన్ మాదిగ కుల సంఘాల, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో శనివారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ డప్పులతో ఊరే గింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం మాదిగ దండోరా మెట్పల్లి డివిజన్ వారి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ కోసం తీర్పు ఉత్తర్వులు ప్రకారం ఈ విద్యా సంవత్సరంలో అన్ని శాఖల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వర్గీకరణ సంపూర్ణంగా పూర్తి చేసి దళిత జాతుల వెనుకబడినటువంటి మాదిగకు , ఉప కులాలకు సరైన న్యాయం చేయవలసిందిగా వినతి పత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల అధ్యక్షులు ఉల్లెందుల గంగారం, శశికుమార్,మాజీ ఎంపిపి పాలెపు నీల, బర్ల రమేష్, పాల్నె రాజయ్య , బర్ల లక్ష్మణ్ ,లింగంపల్లి సంజీవ్ ,బర్ల దివాకర్, బర్ల రవి, సాకలి సందీప్ , లంక శ్రీకాంత్, లంక జనార్దన్, చిన్న రాజం, హనుమంతు, ఎంఆర్పిఎస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మల్లాపూర్, ప్రభాతవార్త:



మాజీ సర్పంచ్ లు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని మొగిలిపేట గ్రామసభలో మాజీ సర్పంచ్ నాగరాజు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోగా..శనివారం గ్రామానికి ఎమ్మెల్యే సంజయ్ నియోజకవర్గ మాజీ సర్పంచులతో కలిసి మొగిలిపేట గ్రామంలో పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిన్నటి వరకు తెలంగాణ పరువు పోయేలా జరిగిన గ్రామ సభల తీరు గురించి విచారం వ్యక్తం చేశారు. తక్షణమే మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లుల విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తక్షణమే స్పష్టత ఇయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

ఎండపల్లి ,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్సై ఉమా సాగర్ కథనం మేరకు ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన సూర ఉదయ్ కిరణ్ (24) అనే యువకుడు తన స్నేహితుడి తో కలిసి ఈనెల 21 న తన ద్విచక్ర వాహనం పై ఎండపల్లి నుండి కొండాపూర్ గ్రామానికి వెళుతుండగా గ్రామ శివారులో ద్వి చక్ర వాహనం అదుపుతప్పి కిందపడడం తో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు హుటా హుటిన ఉదయ్ కిరణ్ ను కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి శనివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

– ముత్తారం తహశీల్దార్ పి.సుమన్

ముత్తారం, ప్రభాతవార్త.

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ముత్తారం తహశీల్దార్ పి.సుమన్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో తహశీల్దార్ పి.సుమన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవడం వల్ల నచ్చిన నాయకుడిని ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుందని, ఓటు హక్కు వినియోగించుకోకపోతే ప్రజాస్వామ్యానికి చేటు చేసినట్లు అవుతుందని అన్నారు. అర్హులందరూ ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవడమేగాక స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అందులో భాగంగానే జనవరి 25న జాతీయ ఓటరు దినోత్స వంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, డిప్యూటీ తహశీల్దార్ ఎండి.షఫీ, సీనియర్ సహాయకులు ఎ.భవానీ ప్రసాద్, గిర్దవార్లు పి.రాజబాబు, శ్రీధర్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మృతి చెందిన బిజెపి కార్యకర్తపై పార్టీ జెండా కప్పిన అధ్యక్షుడు

కథలాపూర్, ప్రభాతవార్త జనవరి 25:



మృతి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఇప్పపెల్లి వాస్తవ్యులైన నాగిరెడ్డి మృత దేహంపై భారతీయ జనతా పార్టీ జెండాను కప్పిన మండల అధ్యక్షుడు మల్యాల మారుతి కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామస్తులు, బీజేపీ సీనియర్ నాయకులు బద్దం నాగిరెడ్డి అకాల మరణం చెందడం అందరిని కలిచివేస్తుంది, బీజేపీ పార్టీలో నక్సలైట్లను ఎదురొడ్డి పార్టీ ఎదుగుదలకు శ్రమించిన ఆయన సేవలను కొనియాడారు శనివారం బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి వారి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ జెండా కప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి వెంట నాయకులు మరిపెల్లి గణేష్, మరిపెల్లి రాజశేఖర్, మామిడిపెల్లి ప్రవీణ్ ఉన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



జాతీయ ఓటర్ దినోత్స వాన్ని పురస్కరించుకొని మండలంలోని డబ్బా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి రవళి ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులు లతో ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కు ఎంత విలువైనదో ప్రజలు గమనించాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. ఈ కార్యక్రమంలో డబ్బా కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్, మాజీ విడిసి చైర్మన్ బైన నడిపి మల్లయ్య, అంగన్వాడీ కార్యకర్త సంజీవరాణి, భూస రమేష్, డాక్టర్ శ్రీధర్, రాదె మల్లేష్, జగ్గన్న శంకర్ గంగాధర్, భూమన్న, కారోబార్ శీను, తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండ పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :



మండలంలోని వర్షకొండ ప్రాథమిక పాఠశాలలో 2025 సంవత్సరపు క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థి సల్వాల శంకర్ తన సొంత ఖర్చులతో క్యాలెండర్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు అచ్చ విజయ భాస్కర్ మాట్లాడుతు ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా గవర్నమెంట్ స్కూళ్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను గవర్నమెంట్ స్కూల్లో చేర్పించాలని అన్నారు. అనంతరం క్యాలెండర్ దాత శంకర్ ను శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రమేష్, కృష్ణంరాజు, నవత, భారతి రాణి, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలను భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు , సస్పెక్ట్స్ గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. .ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, రామ్మోహన్, శ్రీకాంత్,రమాకాంత్, గణేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ గారు అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధికారులు, సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ దేశంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరిపైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి



అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ మురళి కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,సి.ఐ మధుకర్,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారులకు జరిమానా

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:

మండల కేంద్రానికి చెందిన మామిడి రాజ ఎల్లయ్య , ముస్కానిపేట కి చెందిన బొమ్మరవేని రాజు అనే ఇద్దరు వడ్డీ వ్యాపారులకు జరిమానా విధించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు . అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ఆర్థిక అవసరాలు ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు వసూలు చేస్తున్నడన్నా సమాచారం మేరకు గత కొద్ది నెలల క్రితం తనిఖీలు నిర్వహించగా ఇరువురి వద్ద ప్రామిసరీ నోట్స్, డాకుమెంట్స్ లభించినట్లు పేర్కొన్నారు . ఇరువురుపై పై కేసు నమోదు చేసి కేసు నమోదు చేయగా , విచారణ అనంతరం శనివారం జిల్లా కలెక్టర్ మామిడి రాజ ఎల్లయ్య కి 30 వేలు , బొమ్మరవేణి రాజు కి 5 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . అట్టి అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని,చట్ట విరుద్ధంగా,అధిక వడ్డీ రేట్లతో ఎవరైనా దౌర్జన్యం చేస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వడ్డీ వ్యాపారం నడిపేవారి వివరాలు స్థానిక పోలీసు స్టేషన్ లో , లేదా డయల్100 కు పిర్యాదు చేయాలని సూచించారు.

# ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీకి బహుమతుల అందజేత

-క్రీడాకారులు విద్వేశపూర్వకంగా కాకుండా గెలుపే ధ్యేయంగా ఆటలు ఆడాలి

-మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్

వీర్నపల్లి ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలో 76 వ రిపబ్లిక్ డే సంబరాలను పురస్కరించుకొని నిర్వహించిన మండల స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు భారతీయ జనతా పార్టీ వీర్ణపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ మొదటి బహుమతి, ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్లో మొదటి విజేతలు డేర్ డెవిల్స్ టీం కు బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పిట్ల నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ బానోత్ శ్రీనివాస్ నాయక్, బిజెపి సీనియర్ నాయకులు బానోత్ విష్ణు, మాడుగుల లింబాద్రి,బోడ వెంకట్, మామిండ్ల మోహన్, భూక్యా దర్శిసింగ్ నాయక్,రజినీకాంత్ కలిసి బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారము15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమర్థవంతమైన నాయకులను ఎన్నుకున్నట్లయితే, వికసిత్ భారత్ అభివృద్ధి పథంలో నడిపించుటకు యువత ముందుకు రావాలని అప్పుడే ప్రపంచ దేశాలతో మన దేశం ఆర్థికంగా పారిశ్రామికంగా,సమగ్ర అభివృద్ధిలో ముందు ఉంటుందని అందుకు ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు ఓటు హక్కు పై సమగ్రమైన అవగాహన కలిగి ఉండి, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు పాక ధర్మపురి, ఆంజనేయులు, కోఆర్డినేటర్ వి.వాణి, ఆది విష్ణు, బిక్షమయ్య, మనోహర్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం, శైలజ, భార్గవి, దీపికలతోపాటు తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైరన్ తాళంతో దొంగతనాల నియంత్రణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సైరన్ తాళంతో దొంగతనాలను నియంత్రించవచ్చునని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. శనివారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో సైరన్ తాళంతో దొంగతనాలకు వచ్చినవారిని సులువుగా గుర్తించవచ్చునని కాలనీవాసులకు సైరన్ తాళాలపై అవగాహన కల్పించారు. దొంగతనాలు జరగకుండా ఏం చేయాలో అవగాహన కల్పించారు. ఇండ్లకు తాళాలు వేసి బంధువుల ఇళ్లకు లేదా వేరే ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు సైరంతో కూడిన తాళం వేసినట్లయితే దొంగతనానికి వచ్చిన వ్యక్తులు ఆ తాళాన్ని తాకడంతో భారీ శబ్దం వస్తుందని తెలిపారు. వచ్చే శబ్దానికి చుట్టుపక్కల వారు అప్రమత్తమై దొంగల్ని సులువుగా పట్టుకోవచ్చునని వివరించారు. తాళం ఎలా ఉపయోగపడుతుందో కాలనీలోని ఒక ఇంటికి తాళం వేసి ప్రత్యక్షంగా కాలనీవాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.




# మున్సిపల్ సాధారణ సమావేశం

**అంశాల ఎజెండా కౌన్సిల్ లో తీర్మానం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో సిరిసిల్ల పట్టణాన్ని ఎంతో అభివృద్ధి కృషి చేయడం జరిగిందన్నారు. సాధారణ సమావేశంలో పారిశుద్ధ్య నిర్వహణ దృష్టిలో పెట్టుకొని ఎనిమిది సాధారణ అంశాలను ఎజెండాల పెట్టడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డి. లావణ్య , వైస్ ఛైర్మెన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలంలోని రేపాక గ్రామానికి చెందిన లబ్దిదారులకు శనివారం సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందించారు . గ్రామానికి చెందిన బొలగం విజయ కు 60 వేలు , పోతుగంటి సంజయ్ 38 వేలు, రొండ్ల సుమంత్ 22 వేలు, మహబూబ్ అలీ కి 32 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించారు . అంతేకాకుండా పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కొత్తపెల్లి పర్శరాములు 3 వేల 8 వందలు , సలేంద్రి వజ్రవ్వ 13 వేలు , రంగయ్య కు 16 వేల రూపాయల చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో పసుల వెంకట్,కరుణాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు దయాసాగర్ ,మాజీ ఎంపీ టీసీ కాత సుమలత మల్లేశం,రొండ్ల రాజిరెడ్డి , నందిరెడ్డి , మాజీ ఉప సర్పంచ్ లింగం , గూడ బాబు, రవి , మహేష్ , గుర్రం ప్రతాప రెడ్డి, భూపతి రెడ్డి, ఆకుల శ్రీనివాస్, జెల్ల శ్రీనివాస్ ఉన్నారు

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర వైద్య బృందం

గంభీరావుపేట,ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని



పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కేంద్ర వైద్య బృందం శనివారము సందర్శించారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా ఆసుపత్రికి వచ్చే మందులతోపాటు, ఆస్పత్రికి వచ్చే ప్రజలకు అం దుతున్న వివిధ రకాల వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సందర్శించిన వారిలో కేంద్ర బృంద వైద్యులు ఫ్రాన్సిస్ జేవియర్, డాంగ్, ఆస్ప త్రి సూపరింటెండెంట్ సృజన్ ఆర్ ఎం ఓ వైద్యులు సిందూజ, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ సారా నాజ్ లతోపాటు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అటవీ పార్కులో రైతులకు ఆంక్షలు పెట్టొద్దు

**-సందర్శకుల కోసం రిజిస్టర్ ఏర్పాటు చేయాలి**

**-అంబారిపేట పార్కును సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల రూరల్ మండలం అంబారిపేటలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కులో ముఖ్యంగా అంబారిపేట రైతులకు టికెట్ వంటి ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అటవీశాఖ అధికారులకు సూచించారు.శనివారం జగిత్యాల అర్బన్ అంబారిపేట పార్క్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అటవీ శాఖ జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్సీ పార్కులో తిరిగి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా అంబారి పేట్ రైతులకు ఏలాంటి ఆంక్షలు పెట్టొద్దన్నారు.అంబారి పేట్ రైతుల పొలాలకు దారి ఇదేనని చెబుతూ రైతులు పొలం దగ్గరికి వెళ్లే టికెట్ లాంటి ఆంక్షలు విధించరాదన్నారు.అలాగే పార్కులో ఎంట్రీ, ఎగ్జిట్ రిజిస్టర్ లో ఆధారాలు గల ప్రూఫ్ లాంటి జాగ్రత్తలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే పార్కులో సెక్యూరిటీ ఉంటుందని జీవన్ రెడ్డి అన్నారు. పార్కు కు వచ్చిన సందర్శకులకు నీటి సమస్య, తదితర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఫారెస్ట్ అధికారులకు



సూచించారు. మెడికల్ కిట్ తో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్,కౌన్సిలర్లు దుర్గయ్య, హనుమండ్ల జయశ్రీ, నక్క జీవన్,ఆసియా సుల్తానా, కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, రజినీకాంత్,బొల్లి శేఖర్,గిరిధర్, అల్లాల సరిత, రమేష్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు**

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రతిమ హాస్పిటల్ వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో అందరూ ఆరోగ్యం విషయంలో జాగ్రత్త పడాలని ఈ శిబిరంలో ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవాలని అలాగే ఈ ప్రతిమ హాస్పిటల్ లో ఈఎన్టి కి సంబంధించిన ముక్కు చెవి గొంతు ఆపరేషన్లు అలాగే హెర్నీ, కంటి ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని వారన్నారు అదేవిధంగా ఆరోగ్యం విషయంలో అందరూ జాగ్రత్త వహించాలని దీనిని ప్రతి ఒక్కరు మర్చిపోకుండా వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని వాటితో పాటు మందులు ఉచితంగా ఇస్తారని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బైరి రవికి, ఢిల్లీ శంకర్ కు ప్రతిమ హాస్పిటల్ డాక్టర్లకు నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం కోలనూరు ప్రధానోపాధ్యాయులు కొలనూరు గ్రామానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసినారు అనంతరం పరీక్ష చేయించుకున్న పేషెంట్లకు మందులు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరె రవి, మాజీ సర్పంచ్ లు డిల్లి శంకర్, స్వమల మల్లయ్య, పుప్పాల శంకర్ మాజీ ఎంపిటిసిలు చొప్పరి రాజయ్య దొడ్డే శారద శంకర్ రాగిడి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి సమ్మిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు గాను జగిత్యాల జిల్లా మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి 2025 సంవత్సరానికి గానూ ఇండియన్ పోలీసు మెడల్ కు ఎంపికయినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా పట్టణంలో ని సీఐ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. పోలీసు డిపార్ట్ మెంట్ లో తన సేవలు గుర్తించి, ప్రతిష్టాత్మక మైన ఇండియన్ పోలీసు మెడల్ కు ఎంపికవడం చాలా సంతోషకరం అని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన పోలీసు శాఖ లో తన ప్రస్థానాన్ని వివరించారు.వరంగల్ జిల్లా మొగుల్లపల్లి కి చెందిన నిరంజన్ రెడ్డి 1989 లో పోలీసు కానిస్టేబుల్ గా ఎంపికై జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో1990 లో ఉద్యోగం ప్రారంభించారు.విధులు నిర్వహిస్తున్న తరుణంలో పలు సార్లు మావోయిస్టులతో ఎదురు కాల్పుల్లో పాల్గొన్నారు.1992 లో తన స్వగ్రామం లో మావోయిస్టులు కాల్పులు జరపగా.. నిరంజన్ రెడ్డి తో పాటు మరో కానిస్టేబుల్ శంకర్ గాయాల పాలయ్యారు. 1992 అక్టోబర్లో ప్రభుత్వం హెడ్ కానిస్టేబుల్ గా అగ్జిలరీ ప్రమోషన్ కల్పించి సిరిసిల్లలో పోస్టింగ్ ఇచ్చారు. 1994లో ముఖ్యమంత్రి సేవా పథకానికి నిరంజన్ రెడ్డి ఎంపికవగా.. 2000లో ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. 2012 లో సినియార్టీ ప్రకారం ఎస్ఐ గా పదోన్నతి పొంది.. జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు. 2013 నుండి 2015 వరకు గొల్లపల్లి లో ప్రతి ఏడాది నవంబర్ 14న 5వేల మంది విద్యార్థులతో బాలల దినోత్సవాన్ని జరిపించారు. 2014లో గొల్లపల్లి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో సుమారు 12వేల మందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 2016లో కథలాపూర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించి, కథలాపూర్ లో నకిలీ వైద్యులను పట్టుకొని పేదలకు న్యాయం చేశారు. ముంబాయిలో జీవితఖైదు పడి జైలు నుండి తప్పించుకొని తిరుగుతున్న తాండ్రయాల గ్రామానికి చెందిన శ్రీహరి అనే వ్యక్తి ని మహారాష్ట్ర పోలీసులకు అప్పగించి మహారాష్ట్ర డిజిపి నుండి రివార్డును అందుకున్నారు. 2017, 2018లో జగిత్యాల ఎన్ఎస్ఐబీ, ఎస్బిలో విధులు నిర్వర్తించారు. 2023లో సీఐగా అగ్జిలరీ ప్రమోషన్ పొంది .. 2024 లో మెట్పల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఒక్కసారి ముఖ్యమంత్రి సేవా పథకం, 54 నగదు రివార్డులు, జిఎస్ఈలు 49, 32 సార్లు ప్రశంసపత్రాలను అందుకున్న ఆయన పోలీస్ శాఖలో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీసు మెడల్ పొందటం పట్ల జిల్లాలోని పోలీసు అధికారులు హర్షం వ్యక్తం చేసారు.



# మహనీయులు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహనీయుల స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో 9వ వార్డులో మహాత్మా జ్యోతిరావు బాపులే, సావిత్రిబాపులే విగ్రహా ఆవిష్కరణ చేసి, అంగడి బజార్ లో చేనేత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ..మహాత్మా జ్యోతిరావు బాపులే, సావిత్రిబాపులే వంటి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఆ మహనీయుల విగ్రహాలను మన ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. మహాత్మా జ్యోతిరావు బాపులే, సావిత్రిబాపులే వంటి మహనీయులు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని సమాజంలో జరుగుతున్న కుల వివక్షత పై రాజీలేని పోరాటం చేశారని చదువుకున్న ప్రాముఖ్యతను గుర్తించి అనాదు అణగారిన వర్గాలకు ప్రజలు చదువుకోవడం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు శ్రీలత రామ్మోహన్ రావు, కృష్ణ హరి, హరి అశోక్ కుమార్, మానాల కిషన్,లక్ష్మి నారాయణ,అశోక్, బాలే శంకర్,సంపత్, దుమలరాజ్ కుమార్, బోగ చిన్న జి అర్,నాగయ్య, చేటుపల్లి సుధాకర్ ,శ్రీనివాస్, శ్రీ మంజరి, ఉపాధ్యాయ,కుల సంఘాల నాయకులు, కౌన్సిలర్ లు, నాయకులు, తధీతరులు ,పాల్గొన్నారు.

# వెంకటరామిరెడ్డి సేవలు మరువలేనివి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విద్యార్థుల సౌలభ్యం కోసం, విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ కమిటీ ఎదురుగా వెంకటరామిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం సభ్యులు, నియోజకవర్గ రెడ్డి సంఘం నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు,మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపు రెడ్డి , జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు కొప్పెర వెంకటరెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి, మారు సాయి రెడ్డి,పీసు తిరుపతి రెడ్డి, కొమ్ముల రాజుపాల్,మారు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ ప్రవేశ శిక్షణకు ఫిబ్రవరి 10లోపు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆర్మీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ కోసం ఆసక్తి గలవారు ఫిబ్రవరి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో వెలువడే ఆర్మీ నోటిఫికేషన్‌ను పురస్కరించుకుని స్థానిక యువతకు ఆర్మీలో ఉద్యోగం సాధించడానికి శిక్షణ నిమిత్తం అభ్యర్థులకు ఉచిత వసతితో కూడిన శిక్షణను అందిస్తున్నామని, ఈ గొప్ప అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తులను జనవరి 26 నుండి ఫిబ్రవరి 10 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8309435264, 8333044460, 9573688952 నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుపేద పట్టభద్రులకు సంక్షేమ నిధి

## విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషిచేస్తా

## ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా

## పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుపేద ఉపాధ్యాయుల కోసం సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడ్పడతానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శనివారం కరీంనగర్ పట్టణంలో పలువురి పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురి పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యారంగం నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. తాను గెలిస్తే ప్రైవేటు టీచర్ గెలిచినట్టేనని తెలిపారు.. ప్రైవేటు విద్యాసంస్థల సంక్షేమానికి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానన్నారు.ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు, హెల్త్ కార్డుల మంజూరీకి కృషి చేస్తానని వెల్లడించారు... ప్రైవేటు పాఠశాలల అనుమతుల మంజూరి సమయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు... ప్రైవేటు జూనియర్ డిగ్రీ పిజి కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు, విద్యార్థులకు స్కాలర్ షిప్స్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.. గత ఐదు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో గ్రంధాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించాలని... కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంధాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వివరించారు..పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ ను కూడా అందించినటు వెల్లడించారు.. ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు.. రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడిని సృష్టిస్తానన్నారు..రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు..



# ఉనికిని చాటుకునేందుకే బిజెపి,బిఆర్ఎస్ ప్రయత్నం

## సూడ చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

జెండాలు పక్కకు పెడుదాం అభివృద్ధి జండా పడుదాం అన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ నగర ప్రజలను తప్పుదోవ తెరలేపాడని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరేందర్ రెడ్డి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై ఫైర్ అయ్యారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి సభలో జెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తామని చెప్పిన సంజయ్, బిజెపి ఎన్నికల ప్రచార సభ మాదిరిగా నగరంలో ఫ్లెక్సీలు కట్టి, హోర్డింగులతో నింపడమే నిదర్శనమన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు బండి సంజయ్ కి అభివృద్ధి గుర్తుకు రాలేదని స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అకస్మాత్తుగా నగర ప్రజలపై సవతి తల్లి ప్రేమను మొలకపోసినట్టు ఇప్పుడు అకస్మాత్తుగా జ్ఞానోదయం కలగడం హాస్యాస్పదమన్నారు. సభ సక్సెస్ అయిన, సంజయ్ సఫలం కాలేదని చెప్పారు. సుమారు 800 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు జరగగా అందులో కేంద్రం వాటా 50 రాష్ట్ర ప్రభుత్వ వాటా 50 శాతం ఉంటుందని కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగి నట్టు ప్రజలను కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ మభ్యపెట్టడం సిగ్గుచేటన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న సంజయ్ కి ఇప్పటికే నా చిత్తశుద్ధి ఉంటే ఒక్క పనైనా కరెక్ట్ గా చేసి పూర్తి చేయాలని సవాల్ విసిరారు. 800 కోట్లలో 400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య వాటా లేదా అని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా డబ్బులను విడుదల చేసిన విషయాన్ని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రోటోకాల్ అంశంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పనికి రాదని,చేయి మాదే కన్ను మాదే కాబట్టి ఇది మరోసారి పునరావృతం కాకుండా జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇది సున్నితమైన హెచ్చరికగా భావించాలన్నారు. ఎవరో చెప్పారని రాష్ట్ర మంత్రుల విషయంలో, ప్రోటోకాల్ అంశంలో జిల్లా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజా పాలన గ్రామ సభలపై ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేయడం చూస్తుంటే కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టుందని ఎద్దేవ చేశారు ఉనికిని చాటుకునేందుకే బిజెపి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు గత 10 ఏండ్లుగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు కూలీలకు భరోసాను, ఆనాడు అధికారం లో ఉన్న బిఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో ప్రజలు పెద్ద ఎత్తున గ్రామసభలకు హాజరవుతున్నారని చెప్పరు. దరఖాస్తుల స్వీకరణలో స్వల్పంగా లోటుపాట్లు చోటు చేసుకుంటే దాన్ని భూతద్దంలో పెట్టి చూడటం ప్రతిపక్షాల బుద్ధిహీనత్వానికి నిదర్శనం అని తెలిపారు. ప్రతిపక్షాలు బతికి ఉన్నాయని తెలిసేందుకే రేవంత్ రెడ్డి సర్కారు ను విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ చేయూత పథకాలకు దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియని ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మండల పరిషత్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులకు ప్రజలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ప్రజలు దరఖాస్తులు పెట్టే అంశంలో ఆందోళన చెందవద్దని ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి,నర్సి రెడ్డి,తమ్మిడి ఎజ్రా,కుర్ర పోచయ,కీర్తి కుమార్,కొట్టె ప్రభాకర్, అజయ్,మసుమ్, ఖలీల్,భారీ, బషీర్, సాయిరాం, అస్తపురం తిరుమల, ఊరడి లత,షబానా, రజిత రెడ్డి,జ్యోతి రెడ్డి పాల్గొన్నారు.



# సామాన్యుడి ఆయుధం ఓటుహక్కు

## అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి అసామాన్య ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ సింగ్ బొమ్మ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటును మించి ఏది లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ర్యాలీ తీశారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించిన వీడియో సందేశం వినిపించారు. తరువాత ఉత్తమ సేవలు అందించిన ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు, టెక్నికల్ మేనేజర్లు, బీఎల్వోలకు జిల్లా ఉన్నతాధికారులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నవీన్ కుమార్, శ్రీనివాస్, కనుకయ్య, ఎస్.సంపత్, ఈడీఎం శ్రీనివాస్ రెడ్డికి, బీఎల్వో లు కె.స్వరూపారాణి, ఎస్.రాధ, టి. పద్మ, టి. శ్రీదేవి, కమలాకర్ కు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వివిధ మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన పలు పాఠశాలల విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం కళాకారులు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ పాటలు పాడారు. అంతకుముందు ర్యాలీని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఇతర అధికారులతో కలిసి ప్రఫుల్ దేశాయ్ ప్రారంభించగా కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు, స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, డీడబ్ల్యుఓ సబిత, డీఆర్డీఓ శ్రీధర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డీవైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, సీఐ కోటేశ్వర్ రావు, మెప్మా పీడీ వేణు మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకుందాం

## ఎన్నికలయ్యేదాకా కష్టపడండి

## పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇండ్లకు వెళ్లండి

## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో శరవేగంగా దేశాభివృద్ధి జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ పాలనలోనే పట్టభద్రులు, ఉపాధ్యాయులుసహా అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. రోజ్ గార్ మేళా పేరుతో ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా అవినీతి ఆరోపణలకు తావులేకుండా 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. శనివారం కరీంనగర్ లోని




శుభమంగళ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నూతనంగా నియమించిన బీజేపీ మండలాధ్యక్షుడు, ఆఫీస్ బేరర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, గోదావరి అంజిరెడ్డితోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ డి.శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈసారి ఎలాగైనా రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా పనిచేయాలని సంజయ్ కోరారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసి టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కోరారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలను వివరించాలన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భ్రుతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, పీఆర్సీ పెంపు, 317 జీవో సవరణ, డీఏ బకాయిల చెల్లింపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను తుంగలో తొక్కిన అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలన్నారు..

# 28న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎగ్జిబిషన్

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జనవరి 28వ తేదీన జరగబోయే ఎగ్జిబిషన్ (ఫెరియా ఫీస్టా) ను పురస్కరించుకొని కలెక్టర్ పమేలా సత్పతి పోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కరీంనగర్ తో పాటు చుట్టుప్రక్కల గల జూనియర్, డిగ్రీ కళాశాలలకు పోస్టర్స్ అందజేసి ఆహ్వానించామని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి తెలియజేశారు. ఎగ్జిబిషన్ కి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ను రావాలని ఆహ్వానించినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. ఎగ్జిబిషన్ లో కళాశాల వివిధ విభాగాలు వారి ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తారని తెలిపారు. ఫుడ్ మేళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. జనరల్ హెల్త్ చెకప్ కూడా నిర్వహించబడుతుందని అన్నారు.కార్యక్రమంలో బాలికలు, మహిళలకు మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలియజేశారు.

# హుజూరాబాద్ వార్త

## జిల్లాలో రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్‌లపై నిరంతరం నిఘా

**-- ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు**

**-- పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి**

**-- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్స్ గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్ఐ లు రమేష్, మారుతి, పృథ్వీంధర్ గౌడ్, అంజయ్య, అశోక్, ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## కమలాపూర్ పిహెచ్‌సి ని సందర్శించిన ఆస్ట్రేలియన్ కాథలిక్ యూనివర్సిటీ నర్సింగ్ విద్యార్థులు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఆస్ట్రేలియన్ కాథలిక్ యూనివర్సిటీకి చెందిన నర్సింగ్ విద్యార్థులు శనివారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. లోడి ఎంఎస్ఎస్ సొసైటీ ఈ సందర్శనను నిర్వహించింది. వారి పర్యటనలో విద్యార్థులు, వైద్యులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లతో సహా వైద్య సిబ్బందితో సంభాషించారు. పిహెచ్‌సిలో అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్ అరుణ్, డాక్టర్ రోహిత్, డాక్టర్ మాధవి, లోడి సొసైటీ ప్రతినిధులు వీంబాబు, రామకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

## తనుగుల పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, బహుమతులు ప్రధానం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలం తనుగుల పాఠశాలలోని జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు 7000 రూపాయలతో మధ్యాహ్నం భోజనం ప్లేట్లు, ఆటల్లో గెలుపొందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 3000 రూపాయల బహుమతులు, ఎక్కువ రోజులు పాఠశాలకు వచ్చిన వారికి చదువులో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు 1000 రూపాయలు, ప్రోత్సాహకంగా 11,000 రూపాయల వ్యయంతో తనుగుల పాఠశాల పూర్వ విద్యార్థి పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం పాఠశాలలో పనిచేస్తున్న తోట రాజు ఎస్జిటి వారి తల్లిదండ్రులు తోట రాయలింగు ఆగమ్మ జ్ఞాపకార్థం జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత, తనుగుల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణమయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు



అంజని కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, రెండు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**-- సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ప్రజా ఉద్యమాల సారథి, పేద ప్రజల గొంతుక సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల సందర్భంగా సూచికగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో శనివారం నుండి 28 వ తేదీ వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బివి రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బహిరంగ సభలో ప్రసంగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు జక్కుల రమేష్, వడ్లూరి కిషోర్, నాయకులు సిరికొండ మధనయ్య, మారెపల్లి కిరణ్, కల్లూరి శీను, పుల్ల కర్ణాకర్, సుంకర కుమార్, కేసారి రమేష్, వేషాల రమేష్, సుభాష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కేటాయించిన నివేషణ స్థలాల సాధనకై కృషి

**-- నగునూరి శేఖర్**

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలో జర్నలిస్ట్ కేటాయించిన నివేషణ స్థలాల సాధన కోసం దశల వారిగా కృషి చేస్తామని టియుడబ్ల్యూజే(ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ అన్నారు. శనివారం హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం శ్రీ సాయి కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నగునూరి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇళ్ల స్థలాల పూర్తిస్థాయి కేటాయింపు కోసం పలుమార్లు కాంగ్రెస్ నాయకులతో పాటు ప్రజాప్రతినిధులకు, మంత్రులకు వినతి పత్రం అందించి నా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. టీయుడబ్ల్యూ పోరాటాలకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, మన హక్కుల కోసం మరోసారి పోరాట బాట తప్పదని అన్నారు. స్థలాల కోసం మొదటగా సోమవారం నుంచి దశల వారి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. మొదటిరోజు ఎమ్మార్వో కి వినతి పత్రం అందించడంతో పాటు మిగతా అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అప్పటికి స్పందించకపోతే నిరసన కార్యక్రమాలతో పాటు దీక్షలు చేపడతామని, అంతటితోను సమస్య పరిష్కారం జరగకుంటే అమరణ దీక్ష వరకు కూడా వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు భరణి, హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ కన్వీనర్ ధర్మారెడ్డి, కో కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యరాజ్, సునీల్, సీనియర్ జర్నలిస్టులు ఆంజనేయ స్వామి, కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, పరాంకుశం కిరణ్ కుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## ఘనంగా హుజూరాబాద్ మున్సిపల్ పాలక వర్గానికి వీడ్కోలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం పూర్తి కావడంతో శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సమావేశం పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు తమ పదవికాలంలో చేసిన వివిధ పనుల గురించి వివరించడమే కాకుండా తమకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**-- వచ్చే ఎన్నికల్లో అందర్ని గెలిపించుకుంటా....**
**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి....**

హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని పదవీ విరమణ పొందిన కౌన్సిలర్లను వచ్చే ఎన్నికల్లో కూడా అందర్ని గెలిపించుకోవడానికి తాను ముందు ఉంటానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు తమ పదవీకాలంలో హుజూరాబాద్ అభివృద్ధి కోసం కృషి చేసిన కౌన్సిలర్లను అభినందించారు. మీరు చేసిన మంచి పనులే మీకు రాబోయే కాలంలో మేలు చేస్తాయని ఆయన అన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్విని గాంధీ, జూనియర్ అకౌంట్స్ అధికారి జి. సంధ్యారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రషీద్, సీనియర్ సహాయకులు శ్రీకాంత్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, కార్యాలయ సిబ్బంది, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.



# పారదర్శకతతో ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడేలా పని చేయాలి

**-ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలి**

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పూర్తి ఆధారాలతో, పారదర్శకతతో ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడేలా పని చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి, ఎసిపి, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారులతో ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ యుఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులు, పెండింగ్ కేసులపై రామగుండం కమిషనరేట్‌లో సిపి ఎం.శ్రీనివాస్ శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని, దాని గురించి డిసిపి, ఎసిపి, సిఐల స్థాయిలో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్‌ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్‌ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్‌లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు. నమోదైన కేసులకు సంబంధించినటువంటి పెండింగ్‌లో ఉన్న ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్, ఎఫ్‌ఎస్‌ఎల్, పిఎంఎ, డిఎన్‌ఎ, మెడికల్ సర్టిఫికెట్స్, ఎస్సీ, ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచి 2జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికలపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాల మాదిరిగా ఒకేలా పక్క జిల్లాలో జరిగినవా లేదా అని తెలుసుకోవాలని, నిందితులను పట్టుకున్నారా అనే వివరాలు తెలుసుకోవాలని, ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలని, రికవరీ శాతాన్ని పెంచాలని, ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. నేరాల నియంత్రణకు విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలని, సిసి కెమెరాల ప్రాముఖ్యత, ఉపయోగంపై ప్రజలకు అవగాహన కల్పించి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రతి సబ్ డివిజన్, ప్రధాన పట్టణ పోలీస్ స్టేషన్‌లలో తప్పనిసరిగా డ్రోన్ ఉండాలని, డ్రోన్ సహాయంతో పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలీస్ డ్రోన్ పెట్రోలింగ్ ద్వారా ప్రజల రక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు నియంత్రణకు ఏరియల్ నిఘా కూడా జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఈ జూమ్ మీటింగ్‌లో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎసిపి ట్రాఫిక్ నరసింహులు, కమిషనరేట్ పరిధిలోని ఎసిపిలు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్, ఎఓ శ్రీనివాస్, సిసి ఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్ అజయ్ బాబు, కృష్ణ, శ్రీధర్, ఐటి అండ్ కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్‌ఐలు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్, సిసి హరీష్ తదితరులున్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజాస్వామ్యం లో ఓటు వజ్రాయుధం లాంటిదని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి, సి ఏ లు తాసిల్దార్ కార్యాలయం ముందు వేసిన రంగవల్లులు అలరించాయి. అనంతరం నూతనంగా 18 సంవత్సరాలు నిండిన ఓటర్లకు ఓటు హక్కు పత్రాలను అందించారు. రంగవల్లులు వేసిన అంగన్వాడి, సీ ఏ ల కు ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జెసి రంగవల్లులు తిలకించిన అనంతరం మాట్లాడుతూ ఎన్నికలలో తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు. విధిగా వినియోగించుకోవాలని తమకు నచ్చిన నేతను ఎన్నుకునేందుకు ఓటు వజ్రాయుధంలా పనిచేస్తుందని రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయ వచ్చే విధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, రెవెన్యూ సిబ్బంది నూతన ఓటర్ల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య తల్లిదండ్రులకు సూచించారు. రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య ఆదేశాల మేరకు శనివారం రామగుండం మండలంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో సిఆర్‌పి గౌస్ బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు. బడీడు పిల్లల్ని బడిలో చేర్పించాలని, పిల్లలు చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సిఆర్‌పి గౌస్ అవగాహన కల్పించారు. ఈ సర్వేలో నాలుగవ తరగతి చదివి బడి మానేసి ఇంటి వద్దనే ఉంటున్న నవాజ్ అనే విద్యార్థిని గుర్తించి మండల విద్యాధికారి చంద్రయ్య సమక్షంలో రామగుండం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతిలో చేర్పించారు. బడీడు పిల్లలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని, అందుకు ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యను పొంది ఉన్నత విలువలతో భవిష్యత్తులో మంచి స్థానంలో స్థిరపడాలని ఎంఇఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసవి, ఉపాధ్యాయులు రఘుబాబు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో ఉత్తమ ఉద్యోగులు వీరే

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 నుంచి 5 గురు ఉత్తమ ఉద్యోగులను, ఒక ఉత్తమ సూపర్ వైజర్‌ను, ఒక ఉత్తమ అధికారి, ఒక ఉత్తమ సింగరేణీయన్‌ను ఏరియా యాజమాన్యం ఎంపిక చేసింది. ఉత్తమ ఉద్యోగులుగా ఓసిపి 3 అసిస్టెంట్ క్రెచెన్ మెన్ ఎం.ఉదయ భాస్కర్ రావు, ఇపి ఆపరేటర్ తుంగపిండి మల్లేష్, వకీలుపల్లి మైన్ ఎల్‌హెచ్‌డి ఆపరేటర్ చిన్నకుర్తి ముత్తయ్య, సర్ఫేస్ మైనర్, కంటిన్యూస్ మైనర్ ఆపరేటర్ షేక్ అబ్దుల్ నదీమ్, ఓసిపి 3 సిహెచ్‌పి జనరల్ మజ్దూర్ బా దే సదన్ కుమార్‌లు ఎంపిక కా గా, ఉత్తమ సూపర్వైజర్‌గా వకీలుపల్లి గని సీనియర్ మైనింగ్ సర్దార్ బోయిని రాజారాం ఎంపికైనట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని ఆర్జీ 2 ఏరియాలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా సన్మానించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్తమ అధికారిగా ఓసిపి 3 డిప్యూటీ మెనేజర్ కె.శంకరయ్య, ఉత్తమ సింగరేణీయన్‌గా ఓసిపి 3 ఇపి ఆపరేటర్ కామ వెంకటేశ్వర్లు ఎంపిక కాగా, వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రధాన వేడుకల్లో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం సన్మానించనున్నట్లు తెలిపారు.










## ఓటరు చేతిలోనే దేశ భవిష్యత్

**- జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు**

**- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల్లో పారదర్శకంగా ఓటు హక్కును వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమిషన్ సిఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2025వ సంవత్సరం నథింగ్ క్రైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ ప్రవేశ శిక్షణకు ఫిబ్రవరి 10లోపు దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆర్మీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ కోసం ఆసక్తి గలవారు ఫిబ్రవరి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో వెలువడే ఆర్మీ నోటిఫికేషన్‌ను పురస్కరించుకుని స్థానిక యువతకు ఆర్మీలో ఉద్యోగం సాధించడానికి శిక్షణ నిమిత్తం అభ్యర్థులకు ఉచిత వసతితో కూడిన శిక్షణను అందిస్తున్నామని, ఈ గొప్ప అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్మీ ప్రవేశ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను జనవరి 26 నుండి ఫిబ్రవరి 10 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి, ఆపై చదివిన 17 1/2 నుండి 21 సంవత్సరాల లోపు వారు (ఫిబ్రవరి 20, 2004 నుండి ఆగస్టు 20, 2007 మధ్య జన్మించిన) పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు అర్హులుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఉచిత శిక్షణ సంబంధించి మరిన్ని వివరాలకై గ్రామ పంచాయితీ సెక్రటరీ లేదా సంబంధిత మండల పోలీస్ ఎస్ఐని సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8309435264, 8333044460, 9573688952 నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పురపాలక పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పురపాలక సంఘం పాలకవర్గాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఘనంగా సన్మానించారు ఈ మేరకు పురపాలక సంఘం పాలకవర్గం పదవి బాధ్యతలు ఈనెల 27 తో ముగియడంతో పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో ఆయన పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు అనంతరం చొప్పదండి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలను వేశారు చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ భూమి రెడ్డి మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య పురపాలక సంఘ సభ్యులు కొట్టే అశోక్ మాధురి శ్రీనివాస్ మహేశునిసంధ్య మల్లేశం చేపూరి హేమ సత్యనారాయణ బిజిలి అనిత తిరుపతి వడ్లూరి గంగరాజు కొత్తూరు మహేష్ కొత్తూరు స్వతంత్ర భారతి నరేష్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ దండే జమున కృష్ణ నలుమంచు జ్యోతి రామకృష్ణ తదితరులను మున్సిపల్ కమిషనర్ నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం నాయకులు ముద్దం తిరుపతి గౌడ్ సంబోజి సునీల్ కునమల్లరాజశేఖర్ కడారి శంకర్ కల్లేపల్లిఅజయ్ బాబు పాలూరి ప్రసాద్ రాజేందర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్

## బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు ఈ మేరకు సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఎస్సీ బస్తీలలో సమావేశం నిర్వహించారు. చొప్పదండి మండల ఆర్నకొండలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ గొప్పతనాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అనగారిన వర్గాల ఆశదీపం, దళితొద్దారకుడు, బహు ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2017 న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు పార్లమెంట్లో మాట్లాడుతూ రాజ్యాంగం వర్తమానం మరియు భవిష్యత్తుకు మార్గదర్శి అని ప్రతి పౌరుడు ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశము నిర్మించడమే అని గుర్తు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచ తీర్థాలను అభివృద్ధి చేసింది. అంబేద్కర్ గారి ఆశయ సాధనలో భాగంగా అన్నగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా చారిత్రాత్మక కార్యక్రమాలు నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం చేపడుతుందని అందులో భాగంగా మహిళలకు రాజకీయంగా ఎదగాలని 33 శాతం రిజర్వేషన్ కేటాయించిందని తెలియజేసారు. భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజలతో మమేకమై రాజ్యాంగం మరియు డాక్టర్ బాబాఅంబేద్కర్ గురించి తెలియజేసారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజంపేట ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి ఎర్రోళ్ల ప్రశాంత్ బిజెపి సీనియర్ నాయకులు మొగిలి సారయ్య సింగిరెడ్డి భూమ్ రెడ్డి బూత్ అధ్యక్షులు జాతర్ల శ్రీనివాస్ సాదుల రమేష్, బిజెపి నాయకులు వెంకటస్వామి జక్కుల అంజయ్య ఐలయ్య దేవయ్య లచ్చయ్య వెంకటరమణ రాజు సురేష్ పాల్గొన్నారు

# సామాన్యుడికి వజ్రాయుధం ఓటు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త** ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యా లయంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన నమూనా ఓటరు లో ఆయన పాల్గొని మాట్లాడారు 18 సంవత్సరాలు నిండిన వారు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని లేనివారు నమోదు చేసుకోవాలని సూచించారు విద్యార్థులకు విద్యార్థి దశ నుండే ఓటు యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగతాయారు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ నాయకులు పురం రాజేశం ముద్దం తిరుపతి గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ కునమల్ల రాజశేఖర్ కడారి శంకర్ సంభోజి సునీల్ కల్లేపల్లి అజయ్ బాబు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తులం బంగారంతో పాటు లక్షా నూట పదహారులు ఇవ్వాలి

## -- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ ప్రకారం ఆడ బిడ్డల పెండ్లి కానుకగా లక్షా నూట పదహారు లు ఇవ్వాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 55మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు రాగా మండల తహశీల్దార్ జి. శ్రీనివాస్ పంపిణీ కి ఏర్పాట్లు చేయగా దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆడ పిల్లలు న్న తల్లి తండ్రులకు వివాహ సమయంలో బారం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు లబ్దిదారులకు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఉప తహశీల్దార్ నిజా మొద్దీన్, రెవెన్యూ పరిశీలకులు రవి, నర్సయ్య, వివిధ గ్రామాల బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



# నవోదయ లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త



చొప్ప దండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు ఈ మేరకు నవోదయ విద్యాలయం రెండవ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు 1000 లీటర్ల కెపాసిటీ గల మినరల్ వాటర్ ప్లాంటును విద్యాలయానికి బహుకరించగా ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నవోదయ విద్యార్థులు ఎదగాలనే లక్ష్యంతో పూర్వ విద్యార్థులు సహకరించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ పి మంగతాయారు పూర్వ విద్యార్థులు డాక్టర్ కే వాసుదేవ రెడ్డి పి రాజబాబు తిరుపతి కట్టెకోల శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త :



పట్టణంలోనిశ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నేడు జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగావిద్యార్థులకు ఎలక్షన్ విధానం పై అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విధిగా ఎలక్షన్లో పాల్గొని ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్ పంతగాని అనిల్ కుమార్, వెంగల హరిప్రసాద్, అధ్యాపకులు జగన్, రాజేశం, సతీష్, కృపాకర్, అనూష, మోనిక, రేఖ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు క్రీడా పోటీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ న్యాయస్థానంలో న్యాయవాదులకు క్రీడోత్సవాలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు న్యాయవాదుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, అదే విధంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమేగాక ఆరోగ్యవంతమైన జీవితాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సబ్ జడ్జి పిబి కిరణ్ కుమార్, కరీంనగర్ సబ్ జడ్జీ కె. వెంకటేష్, జూనియర్ సివిల్ జడ్జీ పి. ఆలేఖ్య, మేజిస్ట్రేట్ లు గెడెం స్వాతి, పద్మ సాయిశ్రీ, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, కార్యదర్శి మట్టేల తిరుపతి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి సౌమిత్ర, అలేఖ్య లతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోదాముల నిర్మాణం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్మించిన గోదాము ప్రారంభం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



మూడు మసాల క్రితం గోదాం నిర్మాణానికి భూమీ పూజ చేసుకొని ప్రారంభం చేసుకోవడం అభినందనీయమని, నాబార్డ్ నిధులే కాకుండా సొంత సహకార బ్యాంకు నిధులతో పలు గోదాముల నిర్మాణం చేపట్టడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వర్యలో 24 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం ను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న సహకార సంఘాలను ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాభాల బాటలో నడిపించారని, రైతును రాజుగా చేయడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని, సహకార సంఘాలు రైతులకు సేవ చేయడంతో పాటు వాణిజ్యపరంగా కూడా రాణిస్తున్నాయని అన్నారు. జనవరి 26 నుండి పది సంవత్స రాలుగా ప్రజలు ఎదురు చేస్తున్న 4 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నమని, రైతులకు 12 వేల రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్లు ,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ తో పాటు సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పెంటయ్య**

చందుర్తి జనవరి 25 ప్రభాతవార్త:

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు, మండల కేంద్రంలో మార్కండేయ స్వామి దేవాలయంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారని అట్టి రుణమాఫీని పూర్తి చేయలేదన్నారు, వెంటనే పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అధికా రంలోకి రాగానే రైతులకు ఎకరాలు రైతుబంధు 15000 వేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందన్నారు, కౌలు రైతుల హామీ నిలబెటు ట్కోవాలన్నారు, రైతులకు పూర్తిస్థాయిలో పనిముట్లు చిన్న సన్నకారు రైతుకు బోరు మోటర్, ట్రాక్టర్లు, స్ప్రే డబ్బులు, పనిముట్లు రాయితీపై అందజేయాలన్నారు, రైతులు రసా యన ఎరువులకు దూరంగా ఉండాలని, సేంద్రియ ఎరువులు వాడాలన్నారు, వచ్చే నెలలో మండల స్థాయి రైతులకు శిక్షణ శిబిరం ఏర్పాటు



చేయాలని తీర్మానించారు, ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి చంటి బాబురావు. కార్యవర్గ సభ్యులు దుద్దిల్ల లచ్చిరెడ్డి. మండల ఉపాధ్యక్షులు వరికిల బాపు రావు, నాగరాజు, ఎడ్ల కూషాలు, లక్ష్మీరాజం, మర్రి భూమ రాజు, ఏరెడ్డి రాజిరెడ్డి, నల్మాస్ వెంకట్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసిన ఎన్నారైలు

**-కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్నారైలు ఓర్లాండో కు చెందిన పులిజాల శ్రవణ్ కుమార్ యాభై వేల విలువైన క్రీడల దుస్తులు, సిడ్నీ కి చేసిన పెంట రెడ్డి ప్రశాంత్ రెడ్డి ముప్పై వేల విలువైన షుస్‌లు ,ఈగ అరుణ్ భావన ,వేముల వినీల్ అనుష ,మీనాక్షి శ్రీకాంత్ మిగితా దాతలు వాటర్ బాటిల్స్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తమకు క్రీడా దుస్తులు అందించిన ఎన్నారై లకు పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ భన్నాజీ, 5వార్డ్ కౌన్సిలర్ జడల లక్ష్మి శ్రీనివాస్ , 6వార్డ్ కౌన్సిలర్ నీలం కల్యాణి శేఖర్ ,ప్రధానోపాధ్యాయురాలు వత్సల, విద్యా కమిటీ చైర్మెన్ సంగెపు లత ,ఉపాధ్యాయులు ఉమాదేవి, జ్యోతి, రజిత, వినయ్ కుమార్, కమలాకర్ రెడ్డి, ,శైలజ ,ప్రసన్న, సిఆర్పి ఆకుల శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

**- మండల విద్యాధికారి మురళీ నాయక్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

ప్రతిభ గల రంగంలో ఉన్నతంగా ఎదిగేందుకు విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కొనరావుపేట మండల విద్యాధికారి మురళీ నాయక్ అన్నారు. కొనరావుపేటలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడు మదన్ లాల్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మురళీ నాయక్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సన్మార్గంలో నడిచేలా తల్లిదండ్రులు వారి పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, వారిని పరిమితికి మించి మొబైల్ ఫోన్స్ దూరంగా ఉండాలని, చెడు స్నేహాలు పట్టకుండా చూడాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేస్తేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. అనంతరం పిఎం శ్రీ పథకం కింద విద్యార్థులకు వచ్చిన యూనిఫారంలు, టై, బెల్ట్‌లు, ఐడెంటి కార్డులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విజయ్, భాస్కర్, రాము, వెంకటేష్, సంజీవ్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ రమేష్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి తదితరులున్నారు.

## ఎన్నికలపై అవగాహన కల్పిస్తూ మాక్ పోల్

కొనరావుపేట, ప్రభాతవార్త.



స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన కల్పిస్తూ కొనరావుపేట మండలంలోని మర్రిమడ్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మాక్ పోల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వార్డు మెంబర్లుగా, సర్పంచ్‌గా పోటీ పడ్డారు. పలువురు విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ సర్పంచ్, వార్డు మెంబర్లను ఎన్నుకునే పద్ధతిని ఉపాధ్యాయులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.రవి, ఉపాధ్యాయులు భాస్కర్, మంజూల, శాంత కుమారి, బాబు, సతీష్, ఇస్రాత్ తదితరులున్నారు.

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేకు ఆహ్వానం

కొనరావుపేట, ప్రభాతవార్త.

మాఘవ అవమాస్య సందర్భంగా కొనరావుపేట మండలంలోని నాగారంలో ఈ నెల 29న నిర్వహించే జాతర మహోత్సవంలో పాల్గొనాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆలయ కమిటీ తరుపున శనివారం ఆహ్వానించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతర మహోత్సవంలో తప్పకుండా పాల్గొంటానని తెలిపారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల నాగభూషణం, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బొమ్మెన భాస్కర రావు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దూంపేట నాగరాజు, కోశాధికారి సైండ్ల నాగరాజు, అడ్వకేట్ కీసరి శ్రీనివాసు, సూర ప్రశాంత్ తదితరులున్నారు



# వేములవాడ వార్త

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**-ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డిఓ**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



కులమత ప్రాంతాలు వర్గ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి భారత ఎన్నికల సంఘం ఓటు హక్కు కల్పిస్తుందని వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా వేములవాడలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారుఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గత ఎన్నికల్లో 66 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. దేశంలో 99 కోట్ల మంది ఓటర్లు గా నమోదు అయ్యారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని , ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులు ఓటర్ గా నమోదు కావాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశం ఉందన్నారు. అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించి, ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేష్ తో పాటు అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాత్రాజ్‌పల్లిలో వైకుంఠధామాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి లో వైకుంఠధామన్ని ప్రారంభించి, బస్టాండ్ సుందరీకరణ పనులను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. శాత్రాజ్ పల్లి తో ఉన్న అనుబంధం ఈ రోజుది కాదని, శాత్రాజ్ పల్లి ఒక హబ్ గా ఉంటుందనీ ఆలోచన చేసి ఇటీవలే 1 కోటి 50 లక్షలతో ఒక సెమీ అర్బన్ హాస్పిటల్ మంజూరు చేశామని, త్వరలోనే ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసుకుందామని అన్నారు. వేములవాడ మున్సిపల్ నుండి వేరు చేసేందుకు గ్రామస్తులు అందరూ ఒక నిర్ణయానికి వస్తే తప్పకుండా తిరిగి శాత్రాజ్ పల్లి ని గ్రామపంచాయతీగా చేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్ జయ, వేములవాడ ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి తో పాటు కౌన్సిలర్లు, నాయకులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

చందుర్తి జనవరి 25 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రారంభించనున్న రైతు భరోసా పథకాన్ని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని చందుర్తి మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన రైతుకు సంవత్సరానికి ఎకరానికి రూ.12,000 పెట్టుబడి సాయం అందించబడుతుందన్నారు. ఇప్పటికే రైతుబంధు పథకం లబ్ధిదారులుగా ఉన్న రైతులు, ఈ పథకానికి కొత్తగా దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదన్నారు. రైతు తన బ్యాంకు వివరాలను మార్చుకోవాలనుకుంటే, తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.

# మంథనిలో దుద్దిల్ల రాజ్యాంగం

### బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్

రామగిరి ప్రభాతవార్త:



సంవిధాన్ కో బచావ్ అని రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని దేశమంతా తిరుగుతుంటే మంథనిలో రాజ్యాంగాన్ని ఖూనీ చేసి దుద్దిల్ల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్ ఆరోపించారు. శనివారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాము సభలకు అనుమతి కోరితే మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పోలీసులను అడ్డం పెట్టుకుని అనుమతులకు నిరాకరిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని ఆయన విమర్శించారు. ఇటీవల కల్వకుంట్ల కవిత సభకు రామగిరి పోలీసులు అనుమతి నిరాకరించగా నేడు కాటారం పోలీసులు రాజ్యాంగ స్ఫూర్తి ఆవిష్కరణ సభకు అనుమతివ్వలేదని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేస్తే ఎక్కడ తమ పదవులు ఊడుతాయో అని మంత్రి నియంత పాలన సాగిస్తున్నాడని దుయ్యబట్టారు. గతంలో మహనీయులు అంబేద్కర్, కొమురం భీమ్ విగ్రహావిష్కరణలను అడ్డుకున్న మంత్రి ప్రస్తుతం అదే పంథాను కొనసాగి స్తున్నాడని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్, నాయకులు కాపురవేనా భాస్కర్, రొద్ద శ్రీనివాస్, వేగోలపు మల్లయ్య, దామెర శ్రీనివాస్, దాసరి మల్లేష్, గండి శ్రీనివాస్, ఇజ్జగిరి సాకేత్, మాక్సౌల్ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం

మంథని ప్రభాతవార్త :



మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో నూతన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శనివారం వినూత్న రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ట్రాస్మా అధ్యక్షులు ఏ . కేశవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. అనంతరం విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మంథని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు అశోకన్, పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ జోసెఫ్, ప్రిన్సిపాల్ సిస్టర్ సుని సెబాస్టియన్, పేరెంట్ రిప్రెసెంటేటివ్ కె .కుమారస్వామి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

### అర్జీ త్రీ,ఏపీఏజి.యంలు

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఇ.ఆర్. క్లబ్ లో 202425 సంవత్సరానికి గాను నిర్వహించిన క్రీడా వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలతో పాటు, సాంస్కృతిక పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కలిగించడం కోసం క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడలతో క్రమ శిక్షణ కూడా పెరుగుతుందన్నారు. సింగరేణి సంస్థలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు చాలా మంది ఉన్నారని, వారి ఎదుగుదల కోసం సంస్థ యాజమాన్యం మంచి శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి క్రీడాకారుడికి నిత్య సాధన అవసరమని, సాధనతోనే విజయాలు వరిస్తాయని అన్నారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి రిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని శనివారము అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గంభీరావుపేట మండలం నాగంపేట కమాన్ వద్ద ఒక వ్యక్తి బస్సులో వచ్చి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులో తీసుకొని విచారించారు. అతని వద్ద 110 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు వివరించారు. అతనిని విచారించగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ముప్పిడిపల్లి గ్రామానికి చెందిన కల్లపల్లి శ్రీనివాస్ గా తెలిపినట్లు వెల్లడించారు. గత నెల రోజుల క్రితం మహారాష్ట్రలోని బల్లార్షా కు చెందిన గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి అందులో కొంచెం తాను తాగి, మిగిలిన గంజాయిని అధిక ధరకు విక్రయించడానికి ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. పట్టుబడ్డ గంజాయిని సీజ్ చేశారు. వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. మండలంలో ఎవరైనా గంజాయి సేవించిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

## ఆర్.జీ 3, ఏ.పి.ఏ ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే

రామగిరి ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం3 ఏరియా నుండి ఉత్తమ అధికారిగా ఓ.సి2 లో సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న టి.నాగేశ్వరరావు, ఉత్తమ సింగరేణియన్ గా ఓ.సి 1 లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న డి.తిరుపతిరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఉత్తమ అధికారిగా డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీకాంత్, ఉత్తమ సింగరేణియన్ గా ఎస్.డి.ఎల్. ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మేకల రమేష్ ఎంపికయ్యారని తెలిపారు. వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరిగే ప్రధాన వేడుకల్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానిస్తారని తెలిపారు. అదే విధంగా రామగుండం 3 ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఓ.సి1 లో ఇ.పి.ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పి.రాజిరెడ్డి, ఫోర్ మెన్ (మెకానికల్ ) గా విధులు నిర్వహిస్తున్న బుర్ర రాజు, సి.హెచ్.పి. లో కన్వేయర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కె.కిషన్, ఓ.సి2 లో జనరల్ మజ్దూర్(హెమ్) గా విధులు నిర్వహిస్తున్న సత్రం సమ్మయ్య, ఫోర్ మెన్ (మెకానికల్) గా విధులు నిర్వహిస్తున్న కత్తుల రాజు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆకునూరి సుమన్, మల్టీ జాబ్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ అజీద్ ఎంపికయ్యారని, వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న ఏరియా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్ల పంపిణీ

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్ను జిల్లా సాంఘిక సంక్షేమాధికారిని విజయలక్ష్మి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా 68 మంది విద్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్లు, స్వెట్టర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాస్ తదితరులున్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ డే వేడుకలు

మంథని ప్రభాతవార్త:



జాతీయ ఓటర్స్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ భారతదేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాముఖి అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్ కౌన్సిలర్లు , మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి రిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని శనివారము అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గంభీరావుపేట మండలం నాగంపేట కమాన్ వద్ద ఒక వ్యక్తి బస్సులో వచ్చి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులో తీసుకొని విచారించారు. అతని వద్ద 110 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు వివరించారు. అతనిని విచారించగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ముప్పిడిపల్లి గ్రామానికి చెందిన కల్లపల్లి శ్రీనివాస్ గా తెలిపినట్లు వెల్లడించారు. గత నెల రోజుల క్రితం మహారాష్ట్రలోని బల్లార్షా కు చెందిన గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి అందులో కొంచెం తాను తాగి, మిగిలిన గంజాయిని అధిక ధరకు విక్రయించడానికి ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. పట్టుబడ్డ గంజాయిని సీజ్ చేశారు. వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. మండలంలో ఎవరైనా గంజాయి సేవించిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

# ఘనంగా ఓటరు జాతీయ దినోత్సవ కార్యక్రమం

బుగ్గారం ప్రభాతవార్త 25 జనవరి :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం ను పురస్కరించుకొని ఎన్నికల నిర్వహణ చేపట్టి విద్యార్థి నాయకులను ప్రజాస్వామ్య పద్ధతి లో బ్యాలెట్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా శ్రీధర్ రెడ్డి విచ్చేసి ఓటింగ్ సరళిని పరిశీలించి విద్యార్థులను అభినందిం చారు. అనంతరం నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోరిక ప్రకారం బాగా చదవాలని, క్రమశిక్షణ తో మెలగాలని, సోషల్ మీడియా మాయ లో గాని సెల్ ఫోన్ మాయలో పడి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని, మీ కోసం కష్ట పడుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సేవలను త్యాగాలను గుర్తుంచుకొని బాగా చదివి మీకు ఇష్టమైన రంగంలో రాణించి సమాజం లో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవలని తెలియజేశారు , ప్రధానోపాధ్యాయులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి వద్ద ఫోన్ తో గాని, గిజు తో గాని సమయం వృధా చేయకుండా తల్లి దండ్రులు పర్యవేక్షించలో ఉంటే పిల్లలు క్షేమంగా ఉంటారన్నారు పాఠ శాలలో చదువు తో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా విద్యార్థులను తీర్చి దిద్దుతా మన్నారు ప్రయివేట్ స్కూళ్లకు పిల్లలను పంపిస్తే ఫీజుల భారం భరించలేని వారు, అప్పులు చేయాల్సి వస్తుంది అని మన ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు మంజుల, శ్రీనివాస్, రాజేశం, నర్సయ్య, అనిల్, కిరణ్ లు, తల్లిదండ్రులు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మామిడాల శ్రీనివాస్‌ను సన్మానించిన వేముల సుభాష్

బుగ్గారం ప్రభాతవార్త 25 జనవరి :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం గంగాపూర్ గ్రామానికి చెందిన మామిడాల శ్రీనివాస్‌కు తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ సన్మానం చేశారు ఇట్టి కార్య క్రమంలో మహేష్, శ్రీకాంత్, శ్రీధర్, పరమేశ్వర్, మోహన్, రాజు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు నెట్ అందజేత

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నంలో వాలీబాల్ క్రీడాకారులకు మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్ వాలీబాల్, నెట్ అందజేశారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని అందజేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాబోయే రోజులలో జిల్లా, మండల స్థాయి క్రీడల్లో రానించి రాఘవపట్నం గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరుకున్నారు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ ప్రధాన కార్యదర్శి గరిజెల బుచ్చిరెడ్డి, ప్రవీణ్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు జలం ధర్ మల్లయ్య, అశోక్, రమేష్, శ్రీకాంత్ మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ జి. శ్రీనివాస్ నేతృత్వంలో మండలంలోని అన్ని విభాగాల అధికారులు మండల కేంద్రంలో శనివారం ర్యాలీ నిర్వహించి ఘనంగా ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, దేశంలో ఏ ఎన్నికలు జరిగినా ఓటరు గా చేసుకొన్న వ్యక్తి ఓటు వేయుటకు అర్హత కలిగి ఉంటారని, మన ప్రజాస్వామ్య దేశములో ఓటు యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఎన్. రామ్మోహన్, అధ్యాపకులు భాస్కర్, శోభన్ బాబు, కత్తెరశాల, జయపాల్ రెడ్డి, రవీందర్, కల్పన, కరుణ, స్వప్న, శైలజ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్లలో క్రికెట్ టోర్నీ ప్రారంభం


ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో స్నేహమిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని రిటైర్డ్ ఎస్పీ మాదాసు రమేష్ బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా ద్వారా స్నేహభావం పెరుగుతుందని, అలాగే క్రీడల్లో గెలుపోటములను సమానంగా భావించాలని అన్నారు. యువకులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ మిత్ర యూత్ అధ్యక్షుడు జాజాల రమేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రెడ్డవేని సత్యం, టోర్నీ నిర్వాహకులు సామల ప్రశాంత్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శైలేంధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎండపల్లి ప్రభాత వార్త:



పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తాటిపర్తి శైలేందర్ రెడ్డి ,జన్మదిన వేడుకలను మండలంలో పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండుగా పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు, పార్టీ శ్రేణులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శైలేందర్ రెడ్డికి గజమాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు, అలాగే మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు వివిధ ఆలయాల్లో శైలేందర్ రెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

ఎండపల్లి ,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్సై ఉమా సాగర్ కథనం మేరకు ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన సూర ఉదయ్ కిరణ్ (24) అనే యువకుడు తన స్నేహితుడి తో కలిసి ఈనెల 21 న తన ద్విచక్ర వాహనం పై ఎండపల్లి నుండి కొండాపూర్ గ్రామానికి వెళుతుండగా గ్రామ శివారులో ద్వి చక్ర వాహనం అదుపుతప్పి కిందపడడం తో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు హుటా హుటిన ఉదయ్ కిరణ్ ను కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి శనివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త :



15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల తో పాటు లక్ష్మీపూర్ గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వరందన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని దేశ భవిష్యత్తును అభివృద్ధిని నిర్ణయించేది ఓటు మాత్రమేనని ఓటును అమ్ముకోవటం అంటే మన దేశ భవిష్యత్తును తాకట్టు పెట్టడమేనని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎస్సై చిర్ర సతీష్, జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్లు ఏనుగుల మల్లయ్య, సుంకరి రవి, పూర్ణచందర్, లక్ష్మిపూర్ మాజీ ఎంపిటిసి గోవిందుల లావణ్య జలపతి, లీడ్ ఇండియా ట్రైనింగ్ మేనేజర్ తాడూరి శ్రీనివాస చారి, ట్రైనర్లు చెన్నాడి రామకృష్ణ రావు, జక్కుల తిరుపతి, రెవెన్యూ ఆర్ఐలు జీవన్, అనూష, పోలీస్, రెవెన్యూ సిబ్బంది గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండలం, మల్లాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఈరోజు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ నిర్వహించిన ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి ద్వారా శంకర ఐ హాస్పిటల్ ఇన్చార్జ్ పరికిపండ్ల రామ్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిధులు పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి, ధర్మారం బిజెపి మండల అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించాలని కోరుతూ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. తర్వాత ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఈరోజు శిబిరం ద్వారా దాదాపు 300 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించాము. ఇందులో నుండి దాదాపు 150 మందికి కంటి సమస్యలు ఉన్న రోగులను హైదరాబాద్ నానాక్ రామ్ గూడా లోని శంకర్ ఐ విజన్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9652034500, శంకర ఐ హాస్పిటల్, బసంత నగర్, పెద్దపెల్లి జిల్లాను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, డిప్యూటీ సీఈవో కీర్తి నాగర్జున, హాస్పిటల్ ఇంచార్జ్ పరికిపండ్ల రామ్, ధర్మారం ఇంచార్జ్ మామిడిశెట్టి శ్రీనివాస్, ధర్మారం బిజెపి మండల అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి కమ్మర్ ఖాన్ పేట్, మల్లాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం వరలక్ష్మి నారాయణ, గంధం మల్లయ్య, ముగుసాల శ్యామ్ సుందర్ రెడ్డి, సాయవేణి సతీష్, సంతోష్, కొట్టకొల్ల నరసయ్య, గుంటి రమేష్, ఎండి బాబా, వెల్లటూర్ ఇంచార్జ్ గోపతి జనార్ధన్, మంచిర్యాల్ ఇంచార్జ్ ముంగల మహేష్, సీనియర్ వాలంటీర్లు తిరుపతి, మహేష్ పటేల్, సాయవేని సతీష్, బొమ్మేన రమేష్, చంద్రశేఖర్, కన్నం వెంకటేష్, కన్నం పవన్, సంఘ వెంకటగిరి, హాస్పిటల్ డాక్టర్ల బృందం, నలుమూలల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హమాలి సంఘం అధ్యక్షుడిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

హమాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పింగిలి రమేష్, ఉపాధ్యక్షుడిగా వీర్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా సిరిమల్ల వీరయ్య, కార్యవర్గ సభ్యులుగా పోతుల చంద్రమౌళి, కాంతారావు, ఎస్. సమ్మయ్య, భాస్కర్, అశోక్, నర్సయ్య, కొమురయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనను హమాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్క హమాలి కార్మికునికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఎల్లవేళలా వారికి అండగా ఉంటానని తెలిపారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**-ప్రతిజ్ఞ చేసిన ఉద్యోగులు, సిబ్బంది**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా భారతదేశ పౌరులమయిన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వా మ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్ష పాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడ తామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు . అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని వివరించారు. నూతనంగా ఓటరు గా నమోదు అయిన సుద్దాల హర్షవర్ధన్, సుంకనపల్లి స్వాతి, జక్కని ధనుష్, దూడం అఖిల, తోట ప్రసన్నాంభిక కు నూతన ఎపిక్ కార్డులు అందజేసి, అభినందిం చారు.కార్యక్రమాల్లో జడ్పీ సీఈవో వినోద్, ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్లలో ర్యాలీజాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. ముందుగా ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, తహసిల్దార్ ఉమారాణి, అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

**- గ్రామాలల్లో ముందస్తుగా సిఎం సందేశం ప్రదర్శించాలి**
**-రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపడుతున్న నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. నూతన పథకాల లాంచింగ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంచ ిసంగా ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీని తహశీల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపిడిఓ బృందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఎపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు లాంచ్ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. లాంచింగ్ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్య మంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సిఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లను ఆహ్వానించాలని సిఎస్ పేర్కొన్నారు. 4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాల కల్పన మార్చి మొదటి వారంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మోళిక సదుపాయాల కల్పన పనులు మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. పెద్దపల్లిలోని కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడ మోలిక వసతుల నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద మోలిక వసతుల కల్పన పనులు దాదాపు పూర్తయ్యాయని, చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు అవసరమైన విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, డ్రైనేజీ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, మార్చి మొదటి వారం నాటికి పెండిరగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కప్పిపుచ్చు కోవడానినే సునీల్ రావు పార్టీ మార్పు

**-ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావుపై, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం కరీంనగర్ గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడాడు. అధికార దాహం, అవినీతి నుంచి తప్పించుకోవడానికే, కప్పిపుచ్చుకోవడానికే సునీల్ రావు బిఆర్ యస్ పార్టీ నుంచి బిజెపి లో చేరాడని ఆరోపించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారడం సునీల్ రావుకు అలవాటేనని ఎద్దేవా చేశారు..పార్టీ మారే వారికి ప్రాధాన్యత ఇవ్వొద్దని గతంలో బిఆర్ యస్ అధిష్టానానికి చెప్పానన్నారు. సునీల్ రావును మేయర్ చేసి తప్పుచేశామన్నారు.. ఈ విషయంలో నగర ప్రజలను క్షమించుమని కోరుతున్నామని గంగుల కమలాకర్ తెలిపారు. సునీల్ రావు బిఆర్ యస్ పార్టీని వీడటంతో, పార్టీకి పట్టిన దరిద్రం పోయిందని అనుకుంటున్నామన్నారు.. మేయర్ ఆరోపించినట్లు మానేర్ రివర్ ఫ్రంట్ లో అవినీతి జరిగితే ఎలాంటి విచారణ అయిన జరిపించుకోవచ్చని అన్నారు. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీలో చేరిన సునీల్ రావు అవినీతిని బయటపెడుతామని స్పష్టం చేశారు.నోరు అదుపులో పెట్టుకోకుంటే సునీల్ రావు బండారం బయట పెడతామని గంగుల హెచ్చరించారు.

# గ్రామాల్లో కనీస మోలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కథలాపూర్ (ప్రభాతవార్త జనవరి 25):

గ్రామాల్లో కనీస మోలిక సదుపాయాల కల్పన ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శనివారం కథలాపూర్ మండలం దుంపేట, దూలూరు ,సిరికొండ , చింతకుంట గ్రామాల్లో 46 లక్షలతో సీసీ రోడ్లు ,బీటీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ భూమి పూజ నిర్వహించారు.. అనంతరం చింతకుంట గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..వారు మాట్లాడుతూ కథలాపూర్ మండల పరిధిలో 1 కోటి 25 లక్షలు నూతన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల లకు నిధుల మంజూరి చేయడం జరిగిందన్నారు..నేడు పలు గ్రామాల్లో 46 లక్షలతో భూమి పూజ నిర్వహించామన్నారు..నాలుగు గోడల మధ్య దరఖాస్తులు పరిశీలించకుండా ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు..అర్హులను ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగదాని తెలిపారు .. గతంలో ఆనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఇందిరమ్మ ప్రభుత్వన్నీ మీరు ఆశీర్వాదలు అందజేశారనీ అన్నారు..శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో ఫాజిల్ నగర్, చందుర్తి ప్రాజెక్టుల నిర్మాణం 2009 మునుపే మన ప్రాంతంలో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాం అన్నారు.. గత పది సంవత్సరాలుగా పడవు పడ్డ ప్రాజెక్టులను మీ బిడ్డ పూర్తి చేస్తున్నాడనీ తెలిపారు.. గెలిచిన సంవత్సరం లోనే కలికోట సూరమ్మ,మల్రిపల్లి ప్రాజెక్ట్ పనులను ప్రారంభం చేసుకున్నాం ఆ ప్రాజెక్ట్ పూర్తి అయితే మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.. ఆనాడు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని అనేక పథకాలను అమలు చేయడం జరిగిందనీ తెలిపారురైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు. గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు..రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ కట్ట శంకర్ పులి హరిప్రసాద్ వెలిచాల సత్యనారాయణ మహేష్ లోక నరసారెడ్డి ధనుంజయ్ కల్లెడ గంగాధర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

